ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 20

మంగళవారం 21-4-1964 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

బియ్యం మిల్లుల జాతీయీకరణకు ప్రభుత్వం తొందరపడదు

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి హామీ

ధాన్యాల ధరలు మితిమించి పెరిగితేమాత్రం కఠినచర్య తప్పదని హెచ్చరిక

మద్రాస్, ఏప్రిల్ 20 :

బియ్యం మిల్లులపై కంట్రోలుకు సంబంధించి, భువనేశ్వర్ కాంగ్రెసు తీర్మానమును సూక్ష్మంగా పరిశీలిస్తే దానిలో 'క్రమంగా' తీసుకోవాలని స్పష్టంగావుంది. ఆ తీర్మానములో 'క్రమంగా' అనేమాట చాల ప్రధానమైనది. ప్రభుత్వము, వుత్పత్తిదారు, వాడకముదారు, వ్యాపారస్తులు సరిగా గమనిస్తే ఆక్షేపణలకు ఎలాంటి అవకాశము కనబడదు" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఇవాళ మధ్యాహ్నం ఆంధ్ర వాణిజ్య మండలిలో విందు అనంతర సమావేశములో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కు సంబంధించి నంతవరకు తొందరపడి ఏమీ యుదలచుకో లేదని, గొప్పతనముకోసముగాని ఏ మీ చేయదలచలేదు, అని శ్రీ బ్రహ్మానంద డ్డి తెల్పారు.

సభకు మండలి అధ్యక్షుడు శ్రీ సంఘా కా అధ్యక్షత వహించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి స్వాగత వచనములో సినమాచనలు, కోర్కెలకు సమాధానమిస్తూ గా తెప్పారు: "ముఖ్యమంత్రిగా ఈ మండ కి రావడము ఇదే ప్రథమం. ఆర్థికమంత్రిగా ండగా మనము అనేకసార్లు కలుసుకున్నాము. గాట్లాడుకున్నాము. ఆంధ్రప్రదేశ్ క్రమంగా భివృద్ధి అవుతోంది. ఆర్థికస్థితి మరా గా బాగానే వుంది. కొన్నిచిక్కువున్నాయను ండి. కొంతకాలు క్రిందటమీరు నిర్కయం వల్లనో సంఘంలో ప్రాతినిధ్యము రాలు. ఇచ్చాము. అయితే మీ ప్రతినిధి రిగా సమావేశాలలో పాల్గొనటలేదని న్నాము. ఒకపేరు చెప్పకుండా వారికి ఇష్టము చ్చినవారిని పంపే అవకాశము సంస్థలకు వ్వదలబాము. నిర్కయం పన్ను సవరణబిల్లు దర్యములో మీమండలి చాల మంచిసలహాలు చ్చి సహకరించింది. నిర్కయం పన్ను ట్టము 7 సంవత్సరాల అనంతరము సవ ంచబడింది. కేంద్రముపలె ప్రతిఏటా ద్రవ్య భావమును మార్చే అవకాశము రాష్ట్రాలకు దు పూర్వపు శాసనముకంటె ఈ శాసనము రుగుగావుంది. చిన్న చిన్న వర్తకుల ండి పీర్యదులు రాకుండాను, అంతర రాష్ట్ర వ్యాపారదారులు తప్పుకోడికనవి, రు 40 కోటి వ్యాపారములకు లోబడినవారు పన్నుము పండి మినహాయించబడ్డారు. చిన్నవర్తకుల ండి ఆదాయం తక్కువ, గోల ఎక్కువగా ర్తుండేది. ఎక్కువ పన్నులేకుండా గోల క్కువే ఏర్పాటుచేశాము.

రాజ్య పన్నుల కమిషనరును, రిపిన్యూబోర్డు రాయంటు కార్యదర్శిని కనీసము మూడుతెలు గాకపరి వాణిజ్య సంస్థలను కలుసుకొని ప్రభుత్వదులను తెలుసుకొని పరిష్కరించవల సందిగా ఆదేశించాము. ఇప్పుడుపూర్వము కన్న ఏర్పాదులు తగ్గాయి."

ఆహారధాన్యములు గూర్చి మాట్లాడుతూ వివరాలు నాకు తెలియదని ముఖ్యమంత్రి అన్నారు.

"అయితే నేను పర్యటనకు బయలుదేరే ముందు వర్తకులు సీనియర్ ఉద్యోగులతో మాట్లాడారు. డిపాజిట్, రిటర్నులు, మరికొన్ని కోర్కెలను అంగీకరించాము. ప్రణాళికలు అమలుజరుగుతున్నా, వివిధ రంగాలలో మనవిజయాలు సాధించినా ఆహారపదార్థాల ధరలపెరుగుదల సామాన్య జనమునకు ఆందోళన కరముగా వుంటున్నది. ఏ ప్రభుత్వము ఈ ఆందోళనను అలక్ష్యముగా చూడజాలదు.

ధరలు విపరీతముగా పెరిగితే రాష్ట్రప్రభుత్వము, కేంద్రప్రభుత్వము ఈ విషయాన్ని విశాలదృష్టితో గమనించి నిర్దుష్టమైన పరిణామైన చర్యలు తీసుకుంటారు.

నిరుద్యోగ నిర్మూలనకు 8 లక్షలకుపైగా ఖర్చు

హైదరాబాదు, ఏప్రిల్ 19: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జంటనగరాలలో నిరుద్యోగ నిర్మూలనకుగాను క్రింద కొంత సొమ్మును విచ్చిస్తున్నది. 1963-64 లో, దీనికి బడ్జెటులో కేటాయింపబడిన రు 10 లక్షల సొమ్ములో రు 8,83,600 ఖర్చుపెట్టబడింది.

ఈ పథకాన్ని అనుసరించి దరఖాస్తులు పెట్టుకున్నవారికి వ్యక్తిగత పూచీకత్తుపై రు 1000 లకు మించకుండా అప్పులు యిస్తారు. ఇప్పుడు ప్రభుత్వోద్యోగులు కాని వారు అనే పరులు కాని పూచీ యిస్తే రు 1000 ల నుండి రు 5000 ల వరకు అప్పులు యిస్తారు.

పాకిస్తాన్‌పై నిర్బంధాలం

ఢిల్లీ సదస్సు తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: తూర్పుపాకిస్తాన్‌నుంచి వచ్చివేయదలచిన అల్పసంఖ్యాకులందరికీ తగు సౌలీనురక్షణనిచ్చి భారత సరిహద్దులవరకు రవాణాసౌకర్యాలు కలిగించాలని, అందుకు నీలుగా భారత—పాకిస్తాన్ ప్రభుత్వాలు వప్పందం చేసుకోవాలని, పాకిస్తాన్‌లో వదలి పెట్టిన ఆస్తులకు పరిహారమివ్వాలనికోరుతూ అఖిలభారత తూర్పుపాకిస్తాన్ అల్పసంఖ్యాకుల సదస్సు నేడు తీర్మానాలు ఆమోదించింది. ఈ సదస్సు నేటితో ముగిసింది. దేశం నలుమూలలనుంచి 250 మంది ప్రతినిధులతో సహా వేయిమంది పాల్గొన్నారు.

అవహేళనలను త్వరలో వెనక్కి తీసుకొచ్చి వప్పగించాలని, కాందిశీకుల పునరావాసానికి భూమిని పాకిస్తాన్‌నుంచి కోరాలని, అక్కడనుంచి వచ్చినవారికి పూర్తి పౌరసత్వహక్కులు మంజూరుచేయాలని, సరిహద్దులలో పాస్ అవకాశాలను ఏరిపేయాలని కూడా కోరింది. ఈ కోర్కెలు పాటించేట్లు చూసే నిమిత్తం పాకిస్తాన్‌పై ఆర్థిక, దౌత్య నిర్బంధాలను విధించడంగురించి ఆలోచించాలని సూచించింది. సమితి దృష్టికి కూడా ఈ అల్పసంఖ్యాకుల సమస్యను తీసుకురావాలని ప్రభుత్వాన్నికోరింది. ఇటీవల పాకిస్తాన్‌లో మత కల్లోలాలు మూలంగా 20 వేల మంది హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు, దారుణంగా హత్య గావించబడడంవల్ల గాఢమయిన విచారాన్ని, బాధను, వెల్లడించింది. ఈ ఘోరాల మూలంగాను, పాకిస్తాన్ ప్రభుత్వధోరణల మూలంగాను, తూర్పు పాకిస్తాన్‌లో హిందువుల సంఖ్య 1947 లో 140 లక్షలుండగా 1961 లో 93 లక్షలకు తగ్గిపోయిందని, చాలమంది వలసవచ్చారని, వివరించింది.

సందాతో గోల్వాల్కర్ చర్చ

అర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ నేడు దేశీయాంగమంత్రి శ్రీ నందాను కలుసుకున్నారు. జంషెడ్‌పూర్, దూర్కెలాలలో ఈమధ్య జరిగిన మత కలహాలు తూర్పుపాకిస్తాన్ కల్లోలాల ఫలితమే గాని వేరుకాదని ఆయన వివరించినట్లు తెలిసింది,

తూర్పు పాకిస్తాన్‌లో జనవరిలో జరిగిన కల్లోలాలను ఒక సైనిక వర్గపరిపాలన ప్రకారం పశ్చిమ పాకిస్తాన్ ప్రముఖులే నిర్మాతప్రాంతాలలో రెచ్చగొట్టారని, నిజానికి చాలామంది బెంగాలీ ముస్లింలు మంచి నిగ్రహం చూపడమేగాక 22 మంది ముస్లింలు అల్పసంఖ్యాకుల రక్షణకై తమ ప్రాణాలను బలి ఇచ్చారని తూర్పు పాకిస్తాన్ అల్పసంఖ్యాకుల సంఘం మాజీ కార్యదర్శి శ్రీ సమర్‌గుహ నేడాక ప్రకటనచేశారు. బెంగాలీ ముస్లిం పత్రికలు కూడా గొప్ప ఆదర్శం చూపాయని తెలిపారు. హిందూ ఆధిపత్యం తొలగింపుతో కలిగిన ప్రయోజనాలు వల్ల పాకిస్తాన్ పెద్దలకు అభిమానయున్న కిటుకును గ్రహించిన బెంగాలీ ముస్లింలు ఈసారి వారి వలలో చిక్కుకోలేదని, దాని ఫలితంగానే బెంగాలీ బాధితులను వదలివేసిన పోటు ఆందోళన, స్వదేశంపలికై పోరాటం, చివరకు పోరాటం, పాటిని ప్రారంభిస్తామని పిలుపునిచ్చారు. చైనా సిద్ధాంతాల శిక్షణతో గెరిల్లా దళం తూర్పు పాకిస్తాన్ గెరిల్లా దళం మధ్య సమన్యాయగా తయారయిందని పేర్కొన్నారు. దూరత ప్రభుత్వం ఒక పథకంప్రకారం తూర్పుపాకిస్తాన్ అల్పసంఖ్యాకులను రప్పించాలని సూచించారు.

"వారి అల్పసంఖ్యాకుల రక్షణసంఘం" కార్యదర్శి శ్రీ పేమంతకుమారబాబుతో సహా 8 నుండి నేడు కలదా పోలీసులు తేజరక్షణ సిబ్బందులచేత అరెస్టు చేశారు. వీరిలో 5 గురు శాసనసభ్యులు. పాకిస్తాన్‌కై అర్థిక దిగ్బంధన జరపాలన్న ఉద్యమం ప్రారంభం ఇక రెండురోజులుదనగా ఈ అరెస్టులు జరిగాయి.

అబ్దుల్లా విడుదలపట్ల గఫార్‌ఖాన్ ఆనందం

శ్రీనగర్, ఏప్రిల్ 19: శ్రీ అబ్దుల్లా విడుదలపట్ల హృదయపూర్వకమైన సంతోషాన్ని వ్యక్తంచేస్తూ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఒక సందేశం పంపించారు.

ఆ సందేశానికి ప్రత్యుత్తరంఇస్తూ శ్రీ అబ్దుల్లా ఈవిధంగా ప్రతి సందేశం పంపించారు. "తమరు పంపిన సందేశం అందింది. కృతజ్ఞుణ్ణి. మనం సాగించినసమష్టిపోరాటం ఇంకాసాగుతూనేవుంది. మీసందేశంతో పూర్వపు స్మృతులు గుర్తుకువచ్చాయి. మన ప్రజల మధ్య అవరోధాలను పడగొట్టే శక్తిని భగవంతుడు ఇస్తాడుగాక. మీ ఆరోగ్యంకోసం నేను భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను."

ఖాన్ గఫార్‌ఖాన్ మర్దాన్‌నుంచి తమ సందేశాన్ని పంపించారు. అందులో ఇట్లావుంది: "మీ విడుదలకు హృదయ పూర్వకంగా సంతోషిస్తున్నాను. మానవలోకం సేవకు భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకుంటున్నాను."



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి మద్రాసుకు విచ్చేసిన సందర్భంలో నగర ప్రముఖులు న్యూ ఉడ్‌లాండ్స్ హోటల్‌లో 19 వ తేదీ రాత్రి సత్కారవిందు ఏర్పాటుచేశారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికృషిని గురించి ప్రసంగించారు.

పరిశ్రమల అభివృద్ధిలో మద్రాసుతో పోటీ

ఆతిథ్య సంఘం ఏర్పాటుచేసిన విందులో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వివరణ

మద్రాస్, ఏప్రిల్ 20 :

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పరిశ్రమల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేయగలదని, ఈ విషయంలో మద్రాస్‌ను అధిగమించకపోయినా, కనీసము సమానస్థాయి నందుకొనుటకు యత్నించగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

నిన్నరాత్రి 'ఉడ్‌లాండ్స్'లో పుర ప్రముఖులు కొందరు కలిసి ఏర్పాటు చేసిన విందు సమావేశములో మాట్లాడుతూ "కొంచెము భారమైనా అందుకు అవసరమైన విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయదలచినట్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సుగమముగా ఉన్నందున ఇబ్బంది ఏమీ ఉండదని" ముఖ్యమంత్రి అన్నారు.

విందు సమావేశము ఏర్పాటు చేసిన వారిలో శ్రీయుతులు ఎస్. కృష్ణమూర్తి, హెచ్.సి.కొఠారి, యం.డి.టిముత్తయ్య, జయంతిలాల్, పి.సంగ్రామజికా, జె.కె.భువల్కా, రాజాయం, ఎ.ముత్తయ్యచెట్టియార్, కుమారరాజాయం.ఏ.యం.ముత్తయ్యచెట్టియార్ యం.ఏ. అరుణాచలం, ఏయల్.శ్రీనివాసన్., ఎ.యం. మురుగప్పచెట్టియార్, డి. ఎస్. శాస్త్రి, వి.రామకృష్ణ , పి. సూర్యనారాయణ, వి. ఎంబెరు మానార్‌చెట్టి,బి.ఎన్.రెడ్డి,పి.బ్రహ్మయ్య,వి.జి. ఎస్.ప్రసాద్, వై.వెంకన్న చౌదరి, ఎస్.శంభు ప్రసాద్, డాక్టరు-కె.వి.స్వామి, పి.చోలరెడ్డి, వై.రామకృష్ణప్రసాద్, వి. వేణుగోపాల్ ఉన్నారు

విందు అనంతరము జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ మద్రాస్ పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్.వి.వెంకట్రామన్ దక్షిణాది రాష్ట్రాలు తమ సాధన సంపత్తిని సమిష్టి వినియోగము నకు తీసుకుని రావాలని కోరారు.

శ్రీ వెంకట్రామన్ ఇలా చెప్పారు. "శ్రీ బ్రహ్మానందరెడ్డి నేను జైల్లోను, ఇంకా అనేక రంగాలలో అనేక సంవత్సరాలు కలిసి మెలసి పనిచేశాము. సహజ ప్రతిభవలన ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి నిరాడంబరులు వారి నాయకత్వములో ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి చెందగలదని ఆశించుచున్నాను. మద్రాస్ కాస్మాపాలిటన్ నగరము. అనేక జాతులు కులాలు, మతాలు భాషలవారు ఉన్నారు. ఇంత మంది ఉన్నందున కాస్మాపాలిటన్' కాజాలదు. ప్రజలలో ఏకాభిప్రాయం, స్నేహం ఉండాలి. అవిధంగా చూస్తే బ్రహ్మానందరెడ్డి మనవాడే. భాషా ప్రయుక్తంగా రాష్ట్ర విభజనవలన పరస్పరము ఆధరాభిమానములు చెక్కుచెదరనవసరము లేదు. ప్రతి రాష్ట్రమునకు అనేక సమస్యలు ఉంటాయి. రాష్ట్రములన్నీ తమ ప్రజల జీవనప్రమాణాన్ని పెంపొందించుటకు కృషిచేస్తున్నది. అన్ని రాష్ట్రాలు తమ సాధన సంపత్తిని రాసిచేసి వినియోగములోకి తెచ్చిన ఎడం అందరు బాగుపడతారు. మద్రాస్, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య సహకారము చక్కగా ఉంది. ఒక రాష్ట్రం సాధనసంపత్తిని రాష్ట్రమునకు, పొరుగు రాష్ట్రాలకు, దేశానికి ఉపయోగించేట్లు చూడాలి. ఆంధ్ర మద్రాస్ సంబంధించినంతవరకు సంపూర్ణమైన సహకారము ఉంది. దీనికి వ్యక్తిగత సంబంధాలు, స్నేహమే కారణము. బ్రహ్మానందరెడ్డిగారి హయాంలో ఆంధ్రప్రదేశ్‌కుదేశంలోముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో గౌరవ స్థానము కల్పించగలదని ఆశిస్తున్నాను. ఆంధ్రలో అపారమైన ఖనిజ సంపత్తి ఉంది. సమర్థమైన పరిపాలన ఉన్నది. త్వరలో ఇతర రాష్ట్రాలకంటే ముందుకు రాగలదు. అయితే మాకంటే ముందుకు మాత్రం రానివ్వం (నవ్వు)

శ్రీ ముత్తయ్యచెట్టియార్ మాట్లాడుతూ కామరాజ్, శ్రీ సంజీవిరెడ్డిగారి హయాం ఏర్పడిన స్నేహభావము బ్రహ్మానందరెడ్డిగారి హయాంలో కొనసాగగలదని ఆశిస్తున్నామన్నారు. దక్షిణాది రాష్ట్రాలు వాలుగు కలిసి మెలసి ఉంటున్నాయనీ మహారాష్ట్ర కూడా చేరగలదని ఆశిస్తున్నామని చెప్పారు. నదీ జలాల వివాదము తీరి అది అందరికీ ఉపయోగపడగలదని ఆశిస్తున్నట్లు, ఆంధ్రకు పారిశ్రామిక రంగములో మంచి భవిష్యత్తు ఉందని శ్రీ ముత్తయ్యచెట్టియార్ చెప్పారు. ఈ విషయంలో ఆంధ్ర మద్రాసును అనుకరించవచ్చునారు.

మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి.వి. రాజమన్నారు మాట్లాడుతూ పరిస్థితుల ప్రభావమువల్ల శ్రీ సంజీవిరెడ్డి రాజీనామా ఇచ్చినప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అవుతారనేది భాయమైందన్నారు. "ఆయనలాంటి వారు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉండటము అవసరం. ఆంధ్రప్రదేశ్‌కు ప్రశాంత మనస్సు, సానుభూతి స్వభావము గలవారు ముఖ్యమంత్రిగా ఉండటము అవసరము. ఆంధ్రప్రదేశ్ తప్పక అభివృద్ధి అవుతుందని" చెప్పారు.

అభినందనకు కృతజ్ఞత తెలుపుతూ ముఖ్యమంత్రి ఇలా చెప్పారు. "ఈ విందు సమావేశము ఏర్పాటుచేసి పాత స్నేహితులన, కలుసుకునే అవకాశము కల్పించినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను. శ్రీ రాజమన్నారు శ్రీ ముత్తయ్యచెట్టియార్‌లాంటి పెద్దల ఆశీర్వచనములోల పొందగల్గుట అదృష్టముగా భావిస్తున్నాను. శ్రీ వెంకట్రామన్ నేను కలిసి పనిచేశాము. ఆయనను మద్రాసులో అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. ముఖ్యంగా విద్యుచ్ఛక్తి పరిశ్రమల అభివృద్ధికాకపోయినా కనీసము సమాన స్థాయికి రావడానికి యత్నిస్తున్నాము. అయితే జల సంపద విషయంలో మీరు మా స్థాయికి రాలేరు. పరి పరిశ్రమల విషయంలో మీతో పోటీపడుటకు కృషి చేస్తున్నాము. రాష్ట్ర ఆర్థిక స్థితి బాగా ఉంది. రోడ్డు రవాణా చేరకుండా బడ్జెట్ రు 138 కోట్లు ఉంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి జరుగుతున్న కృషితో మా అందరి సద్భావము, సహకారము ఉండగలదని ఆశిస్తున్నాను."

శ్రీ పంచాగ్నుల సూర్యనారాయణగారు వందన సమర్పణ చేశారు.

సమ్మె విరమణ

విశాఖపట్టణం, ఏప్రిల్ 19: విశాఖపట్టణం రేవులో 17 రోజులుగా జరుగుతున్న సమ్మె నేటి ఉదయంతో విరమణ జరిగింది. అన్నిరకాల కార్మికులు తమ పనులలో చేరారు.

లావోస్ ప్రధాని ఫౌమా విడుదల

అధికారం తిరిగి కైవసంచేసుకున్నట్లు వదంతి: మితవాదవర్గం తిరుగుబాటు విఫలం

లండన్, ఏప్రిల్ 20 :

లావోస్‌లో తటస్థవాది ప్రధాని శ్రీ సౌవన్నఫౌమాను నిన్న తిరుగుబాటుచేసి, అధికారాన్ని కైవశం చేసుకున్న దక్షిణ పక్షీయులు విడుదలచేసినట్లు సైగాన్‌లోని దౌత్యవర్గాలవారు చెబుతున్నారు.

ఫౌమా రాకుమారుడు విడుదల చేయబడినవార్తను వారు ధృవపరుస్తున్నారు గాని, తిరిగి ఆయన అధికారాన్ని చేబట్టినట్లు వస్తున్న వార్తలనుగూర్చి ఏమీ చెప్పలేకుండా వున్నారు.

అయితే అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో ఆదేశం విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ రిచర్డ్ ఫిలిప్స్‌మాత్రం లావోస్‌లో అధికార పరివర్తనం అంతం అయిందని, తిరిగ అధికారం శ్రీ ఫౌమావశం చేయబడిందని తమకు వార్తలు అందినట్లు పేర్కొన్నారు.

"అయితే ఇప్పుడు ఈ సమయంలో దీనిని గూర్చి మేము ఎటువంటి వ్యాఖ్యా చేయదలచుకోలేదు" అన్నారు.

సైగాన్‌లోని అమెరికా దౌత్యవర్గాలవారు, శ్రీ ఫౌమా విడుదల అయినారని, పరిస్థితి తిరిగి సూమూలుస్థితికి వచ్చిందని అంటున్న వార్తలు వచ్చాయి.

ఈ తిరుగుబాటును తెప్పించినందుకు, ఆ తిరుగుబాటు తెచ్చినవారి నాయకుడు, జనరల్ ఫౌమానో సవన్‌కు, క్షమాపణ చెప్పినట్లు సైగాన్‌కు కొన్నివార్తలు వచ్చాయిగాని అధికారధృవపడలేదు. ఇవిపూహాగానాలై వుండవచ్చునని కొందరు భావిస్తున్నారు.

ఈలోగా వియంటియేన్ రేడియో ఇంకాఅధికార పరివర్తనపు ప్రకటనలవే ప్రసారం చేస్తున్నది. జనరల్ కాంగ్‌లీగూడా ఈ తిరుగుబాటును బలపరుస్తున్నట్లు చెబుతున్నది.

నిన్న జరిగిన విన్నవంఅనంతరం శ్రీ ఫౌమా అధికారాన్ని అప్రగించివేసినట్లుమాత్రం ఈ రేడియో తన ఏప్రసారంలోను పేర్కొనలేదు.

పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లుమాత్రం ఈ రేడియో ప్రకటించింది.

లావోస్‌లో పరిస్థితిగూర్చి ఎటువంటి వ్యాఖ్యానుగాని చేయడానికి సైగాన్‌లో వున్న అమెరికా విదేశాంగమం తి తిరస్కరించారు. ఆ తర్వాత ఆయన వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్లారు.

సౌవన్న ఫౌమా విడుదల!

పారిస్, ఏప్రిల్ 19: తనభర్త అయిన శ్రీ సువన్న ఫౌమాను ఖైదులోంచి విడుదలచేసినట్లు తనకు వియంటియేన్ నుంచి వార్త వచ్చినట్లు ఆయనభార్య శ్రీమతి సౌవన్న ఫౌమా రాకుమారి ప్రకటించారు.

రష్యా రేవు వ్లాడివాస్టక్

తనదని చైనా వాదం

లండన్, ఏప్రిల్ 20: దూరప్రాచ్యంలో రష్యా రేవుపట్నమైన వ్లాడివాస్టక్ తమకు చెందినదైనట్లు చైనా చూపుతున్నదట.

ఆ రేవుపట్నమూ, ఆ చుట్టువ్రక్కల ప్రాంతమైన మారిటిమ్ రాష్ట్రమూకూడ చైనావేయినట్లు ఆదేశం ఈమధ్య ఒక దేశపటంలో చూపిందనీ 'సండే టెలిగ్రాఫ్' పత్రిక వ్రమరించింది. మెక్సికోలో ఇటీవల జరిగిన 'చైనా వర్తకసంత' సందర్భంలో ప్రచురించిన ఒక పుస్తకంలో ఈ దేశపటం ఉన్నదట.

1860 లో జరిగిన పెకింగ్ సంధివ్రకారం ఈప్రాంతం చైనానుంచి రష్యావరమైంది. అది అన్యాయంగా జరిగిన సంధిఅని చైనా ఇది వరకే ప్రకటించివుంది.

ఈ ప్రాంతీయసమస్య రెండుదేశాలమధ్య చర్చివ్రసంఘర్షణకు దారితీయగల సామర్థ్యం గలిగినట్టిదని పరిశీలకుల భావం. (నాఫెన్)

భూటాన్‌లో చైనా సేనలు

ధృవపడని వార్తలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 19: భూటాన్‌లో కొన్ని ప్రాంతాలలో చైనాసేనలు ప్రవేశించాయన్న వార్తలు నేటిఉదయం అందాయిగాని, ఆ వార్తలు ఇంకా ధృవపరచబడలేదు.

కొన్ని పత్రికలలో వచ్చినవార్తల ప్రకారం చైనా సైన్యాలు సిక్కిమ్, భూటాన్‌ల సరిహద్దులలో సమీకరించ బడుతున్నట్లు, భూటాన్‌లో కొన్నిచోట్ల లోపలకు చొచ్చుకు వచ్చినట్లు తెలియవస్తున్నది.

ఉత్తర సరిహద్దులపొడుగునా చైనా సైన్యాలు భారీఎత్తున పూర్వంకన్నా అధికంగా కేంద్రీకరించ బడుతున్నట్లు రక్షణ మంత్రి ఇటీవల పార్లమెంటులో చేసిన ప్రసంగాన్ని ఈ సందర్భంలో అధికార వర్గాలవారు ఉదహరిస్తున్నారు.

చుంబీలోయలో చైనా సైన్యాలు ఎక్కువగా కేంద్రీకరింపబడినట్లు అధికార ప్రతినిధి నేడు ధృవపరచారు.

ఆలకాపరికి గోమాతల సంరక్షణ

పులిని పశువులు హతమార్చిన వైనం

నూరత్, ఏప్రిల్ 20 : ఒక పులివాతబడి తమ్ము కాస్తున్న ఆలకాపరి మరణించకుండా ఒక ఆవులమంద ఆతనిని రక్షించిన ఉదంతం నేడు ఇప్పటికి చేరిన వార్తల వల్ల తెలిసింది.

ఈ సంఘటన గుజరాత్ రాష్ట్రంలోని వనార్ గ్రామం సమీపంలో వున్న అడవులలో గత వారాంతరలో జరిగింది.

ఆ ఆవులు ఆలకాపరిని రక్షించడమేగాక, పులిపైపడి, తుమ్మి, పొడిచి, తొక్కి, దాన్ని చంపివేశాయి.

పశువుల కాపరి ఆవులను మేపుకుతరావడానికి ఆ అడవిలోనికి లోలుకు పోయాడు. అప్పుడు చెట్టుగుంపుల్లోనుంచి ఒక పులివచ్చి ఆవులమందమీద పడింది. అంతట ఆ ఆలకాపరి తన చేతిలోని కర్రతో ఆ పులిని కొంతసేపు తరిమికొట్టాడు. కొంతసేపు దానితో పోరాటం సాగించాడు. కాని పోరాటంవల్ల లాభంలేకపోయింది. అంతలో పశువులు దేగి పులిపైపడ్డాయి. కొమ్ములతో కుమ్మాయి. పొడిచి ఆ పులిని చంపివేశాయి. కాపరిని రక్షించాయి.

ఆకాపరిని ఆస్పత్రిలో చేర్చారు. అతని శరీరంఅంతా గాయాలతో నిండిపోయి వుంది. అతని పరిస్థితి ప్రమాదభాయిష్టంగా వున్నట్లు ఈ వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పరిస్థితి

త్వరితగతిని మెరుగు చేయాలని డా॥ రావు

హైదరాబాదు, ఏప్రిల్ 19: ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తిపరిస్థితిని త్వరితగతిని మెరుగుగావడానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర నీటివనరుల విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిక్కడ విజ్ఞప్తిచేశారు.

తృతీయ ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్‌కు 150 మె. గా. విద్యుచ్ఛక్తిలోటు ఉంటుందని, ఆంధ్ర ప్రదేశ్ లో తలసరి విద్యుత్‌వాడకం భారత్‌లో కల్లా తక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ పరిస్థితిని సరిదిద్దటానికి చర్యలు అవసరమని ఆయన తెల్పారు.

కొత్తగూడెం, రామగుండం కాలరీప్రాంతాలలో విద్యుత్ ఉత్పత్తికి, దిగువ సీలేరు, శ్రీ శైలంలో జలవిద్యుత్‌ఉత్పత్తికి రాష్ట్రానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, ఈ నాలుగు ప్రాజెక్టులను చురుకుగా నిర్వహిస్తే రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి మెరుగవుతుందని ఆయన చెప్పారు.

బెంగుళూరు, ఏప్రిల్ 19: మద్యనిషేధం వ్యవహారంలో టేక్‌చంద్ సంఘం సమర్పించిన నివేదిక "నిర్మాణాత్మకంగా" వున్నదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అన్నారు.

దక్షిణ వియత్నాంలోగూడా తిరుగుబాటు ప్రమాదం!

అధికార పరివర్తనం జరక్కుండా చెయ్యడానికి అమెరికా తంటాలు

లండన్, ఏప్రిల్ 20 :

దక్షిణ వియత్నాంలోగూడా అధికార పరివర్తనం జరుగుతుందేమోనన్న భయం అధికం అవుతున్నది. ఈ విప్లవం ఈ 48 గంటలలోగా ఎప్పుడన్నా జరగవచ్చునని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే అమెరికావారు దక్షిణ వియత్నాంలో ఈ విప్లవం రాకుండా తెయ్యడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. విప్లవాన్ని తెద్దామనుకుంటున్నవారిని, అడ్డానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు.

దక్షిణ వియత్నాంలో జనరల్ ఖాన్ ప్రభుత్వాన్ని పడద్రోసే కమ్యూనిస్టు విద్రోహాన్ని అణచే నిమిత్తం అమలు అవుతున్న కార్యక్రమం తెల్పరివచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

సుమారు 10 రోజుల్లోను దక్షిణ వియత్నాం ప్రభుత్వాన్ని పడద్రోయడానికి 2 ప్రయత్నాలు జరగాయని, అయితే అవి విఫలమైనాయని తెలియవస్తున్నది.

ఇప్పుడు ఈ కొత్త విప్లవాన్ని తెల్పిపెట్టదలచుకున్న నాయకు లెవరో, వారి పోడాలేమిటో, పేర్లేమిటో, సైగాన్‌లోని అన్ని దేశాల రాయబారి కార్యాలయాలకు తెలుసునని డెయిలీ మెయిల్" సింగపూర్ విలేకరి వ్రాస్తున్నాడు.

ఈ విప్లవంలోపాల్గొనగలవన్న అనుమానం వున్న సైన్యాల యూనిట్లన్నింటిని, సైగాన్‌కు పిలిచి, దక్షిణ వియత్నాం రక్షణ మంత్రి, సర్వసేనాని మేజర్ జనరల్ ట్రాన్ రిన్ బిం, సైనికాధికారులు గ్రూనిత బ్రిగేడియర్ జనరల్ న్గూయెన్‌ధ్యాలు తమక్రింద వుంచుకున్నారు. (నాఫెన్)

రాష్ట్రం ఏర్పడకపోతే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అయ్యేదికాదు

అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహావిష్కరణ చేస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 20:

"ప్రత్యేక రాష్ట్రము ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ బాగా అభివృద్ధి అయింది. అవుతోంది. ఎవరు ఎన్ని వ్యాఖ్యానాలు చెప్పుకున్నా కేవలం పొట్టిశ్రీరాములుగారి ఆత్మత్యాగము వల్లనే ఆంధ్రరాష్ట్రము ఏర్పడిందనుటలో సందేహము ఏమీలేదు" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం రాయపేట హైరోడ్‌లోని పొట్టిశ్రీరాములు స్మారక భవనములో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహమును ఆవిష్కరించారు. పలువు మాజీ మద్రాస్ షరీఫ్, ఆంధ్ర వాణిజ్య మండలి మాజీ అధ్యక్షులు శ్రీ వి. ఎంబెరుమానార్ చెట్టి అధ్యక్షత వహించారు.

ఆంధ్ర బాలానంద సంఘం (మద్రాసు) బాలికలచే ప్రార్థన అయిన తరువాత పొట్టి శ్రీరాముల జయంత్యుత్సవాల సంఘము, పొట్టిశ్రీరాములు స్మారక ట్రస్టు కార్యదర్శి శ్రీ వై. ఎస్. శాస్త్రి నివేదిక సమర్పించి, సత్య, అహింస, ప్రేమలకు దూత అయిన శ్రీరాములు గారి లక్ష్యాలను నెరవేర్చుటకు ఆంధ్రప్రదేశ్‌లోను ఇతరత్రా ఉన్న ప్రజానీకానికి తగిన వాతావరణ, అవకాశాలను కల్పించాలని ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు.

నివేదికలో ఇలా చెప్పారు : "గాంధీజీ మినహా, ఒక మహాత్కార్య సాధన కోసము ఆత్మ త్యాగము చేసి ప్రజల ఆదరాభిమానములు పొందిన వ్యక్తి శ్రీ శ్రీరాములు తప్ప చరిత్రలో మరొకరు ఉన్నట్లు కనబడరు. గాంధీజీ అడుగు జాడల్లో శ్రీరాములు గారు హరిజనోద్ధరణకు, నిర్మాణ కార్యక్రమములకు కృషి చేశారు. నైతిక విలువలు ఆధారముగా వ్యవహరించారు. శ్రీరాములు గారు ప్రత్యేకముగా ఆంధ్రకు ఎంతో ఉపకారము చేశారు. ఈ తరములోని మహాపురుషులలో ఒకరు ఆయన. ఆయన లేక పోయిన వారి ఆత్మబలము మన కందరికీ అండగా ఉంటుంది. ఈ సందర్భములో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిచే స్మారక భవనములో పొట్టి శ్రీరాములు గారి విగ్రహావిష్కరణ, శ్రీ కె. సంజీవనాయుడు గారిచే శ్రీ వి. సుబ్బరాయగుప్త రచించిన 'శ్రావణ కుమార చరిత్ర' విడుదలతో పాటు అమరజీవి 63వ జయంతిని కూడా జరుపుకుంటున్నారు. మనము ఇక్కడ సమావేశమైన స్థలము పవిత్రమైనది. చరిత్ర ప్రసిద్ధమైనది. ఇక్కడ నుండే అమరజీవి మనలో ఆత్మ గౌరవ భావమును వెదజల్లారు. దేశభక్తిని పురిగొల్పారు. ఇక్కడ నుండి శ్రీ శ్రీరాములుగారు పరిపాలన సౌకర్యము కోసము రాష్ట్రాల పునర్విభజన ఆవశ్యకతను భారత ప్రభుత్వము వారి దృష్టికి తెచ్చారు. ఈ చోటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, స్మారక చిహ్నముగా నిలిపిట్టారు. వారి ఉదారతకు కృతజ్ఞత తెలుపుతున్నాను.

ఈ భవనము నిర్వహణకు ప్రభుత్వము 11 మంది సభ్యులతో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టును ఏర్పాటు చేశారు. నిర్వాహక బాధ్యతను నెల్లూరు పి. డబ్ల్యు. డి మాజీ పర్యవేక్షకుడు పద్మగిరి. ట్రస్టు కోర్కెలను పరిశీలించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక మరమ్మతులకు గాను రు 3 వేలు, భవనము అభివృద్ధికి రు 13,200లు మంజూరు చేశారు. ఈ పనులు దాదాపు పూర్తి అయ్యాయి. శ్రీరాములు గారి ఆత్మ త్యాగము అనంతరము ఏర్పడిన పొట్టి శ్రీరాములు మిషన్ ప్రత్యేక సంఘాల ద్వారా జయంతిని, వర్ధంతిని ప్రతి ఏటా జరుపుతున్నారు. మిషన్ ఒక గ్రంథాలయమును కూడా నిర్వహిస్తున్నారు. అమరజీవి సంస్మరణకు గాను అమరమైన చర్యలను గూర్చి ఆలోచిస్తున్నారు. విగ్రహావిష్కరణ ఇందులో అంతర్భాగమే. శ్రీ వి. ఎంబెరుమానార్ చెట్టి అధ్యక్షత క్రింద, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ద్వారా ఈ కార్యక్రమము నెరవేరుతున్నందుకు, శ్రీ జి. వెంకటావలపతి గారు కార్యక్రమమును ప్రారంభించుచున్నందుకు చాలా సంతోషంగా ఉంది."

విగ్రహ ప్రతిష్టకు అవకాశము కల్పించిన శ్రీ బి. ఆర్. చంద్రన్, శిల్పి ఎస్. పి. పిళ్లేలకు శ్రీ శాస్త్రి కృతజ్ఞత చెప్పారు.

తరువాత జయంతి ఉత్సవాల సంఘ అధ్యక్షుడు శ్రీ బలుసా సూర్యనారాయణ చెట్టి ముఖ్య మంత్రికి, తదితర ప్రముఖులకు సభికులకు స్వాగతము చెప్పారు.

శ్రీ జి. వెంకటావలపతి ఉత్సవమును ప్రారంభిస్తూ కేవలం ఆంధ్రరాష్ట్రం కోసమే శ్రీరాములు గారు ఆత్మ త్యాగము చేయలేదని వారికి ఆత్యంత ప్రియమైన గ్రామ స్వరాజ్య స్థాపనకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వెంకటావలపతి ఇంకా ఇలా అన్నారు: "ప్రతి ఇంట ఒక రాట్నము ఉండాలనే వారు శ్రీరాములుగారు. వారికి ఖద్దరు అంటే ఎంతో అభిమానము. వారి కృషి ఫలితముగానే హరిజన దినము జరుపడము. ప్రారంభమైంది. మహాత్మాగాంధి ఆశించిన గ్రామ స్వరాజ్యము ఇంకా రాలేదని అంటూ ఉంటేవారు. "త్యాగము లేకుండా మనకార్యములు సాధించ బడవు" అని వివేకానంద అన్నారు. అల్లాగే త్యాగము ద్వారా మనకార్యము సాధించారు శ్రీరాములు గారు. శ్రీరాములు లాంటి వారు రాష్ట్రానికి పది మంది ఉంటే మహాత్మా గాంధి ఆశించిన స్వరాజ్యమును సాధించుకోవచ్చును. స్వరాజ్యము వచ్చింది. ఇక గ్రామ స్వరాజ్యము రావాలి. శ్రీరాములు గారు కేవలం ఆంధ్ర రాష్ట్రముకోసమే అంత కోర దీక్ష పూనలేదని నా అభిప్రాయము. గ్రామ స్వరాజ్యము వారి లక్ష్యము. అలక్ష్య సాధనకు కృషి చేస్తే వారికి శాశ్వత స్మారక చిహ్నం ఏర్పాటు చేసిన వారవుతాము."

మిషన్ కార్యదర్శి శ్రీ వై. ఎస్. శాస్త్రి ఉత్సవ సందర్భమున అందిన సందేశాలను చదివారు. శ్రీయుతులు అంజనేయులు గుప్తా (నెల్లూరు) డా. కె. నారాయణమూర్తి జి. వి. సుబ్బరావు (గోష్టి) కొత్తూరు సుబ్రహ్మణ్య చెట్టి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు సందేశాలు పంపిన వారిలో ఉన్నారు. శ్రీ జి. వి. సుబ్బరావు తమ సందేశములో పొట్టి శ్రీరాములు గారి జీవిత చరిత్రను వ్రాయించుటకు పూనుకోవాలని సూచించారు.

శ్రీ వి. ఎంబెరుమనార్ చెట్టి అధ్యక్షోపన్యాసములో శ్రీరాములుగారి జన్మదినమును శలవు దినముగా ప్రకటించాలని. పొట్టి శ్రీరాములుగారి జ్ఞాపకార్థము ప్రత్యేక తపాలా బిళ్లను వేయించుటకు కృషి చేయాలని ముఖ్య మంత్రిని కోరారు.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించే అదృష్టము కల్పించినందుకు కృతజ్ఞత తెలుపుతూ శ్రీ ఎంబెరుమనార్ చెట్టి ఇంకా ఇలా చెప్పారు : "జయం త్యుత్సవాలకు ఇంత వరకు రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, ఉపాధ్యక్షులు, సుప్రీంకోర్టు, న్యాయమూర్తులు, వ్యాపారస్థులు న్యాయవాదులు, డాక్టర్లు ఉద్యోగులు, కవులు, రచయితలు, పండితులు, కళాకారులు అధ్యక్షత వహించారు. దీనిని బట్టి ప్రజలలో శ్రీరాములుగారి ఎడల గల గౌరవాభిమానములు వ్యక్తము అగుచున్నవి. అమరజీవికి శ్రద్ధాంజలి సమర్పించుటకు ఇక్కడ సమావేశమైనాము. నిజానికి ఇక్కడ నుండే అమరజీవి మనలో ఆత్మ గౌరవ భావమును వెదజల్లారు. దేశభక్తిని పురిగొల్పారు. గాంధీజీ అడుగు జాడలో నడిచారు. ప్రత్యేక రాష్ట్రము లేనందున ఆయన అనేక ఆటంకాలను ఎదుర్కొనవలసి వచ్చింది. భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సిద్ధాంతమైన సంగతి అందరికీ తెలిసిందే. శ్రీరాములు గారి ఆత్మ బలిదానము ఫలితముగా ఆంధ్ర రాష్ట్రము ఏర్పడుటయే గాక ఆంధ్ర రాష్ట్రము భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణమునకు దారి తీసింది. మద్రాస్, ఆంధ్రప్రదేశ్‌ల అభివృద్ధిని బట్టి ఈ నిర్ణయంలో తప్పు పడగా లేదని తేలిపోయింది. శ్రీరాములుగారు చేసిన త్యాగము వెందిన వారు గాదు. వెనుకటి ఆంధ్రులు వెందిన వారు గాదు. ఈ భవనమును కొని శ్రీరాములు గారికి స్మారక చిహ్నముగా నిర్మాణము చేసి నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుచున్నాను. ఈ చరిత్రాత్మక స్థలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విగ్రహమును ఆవిష్కరించుటకు సంతోషముగా ఉంది.

తరువాత ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీరాములుగారు ప్రయోగించిన ఆయుధము చేసి అమరజీవి అయిన స్థలంలో బ్రాహ్మణులు వేద సంస్కృత పఠనము చేస్తూ ఉండగా శ్రీరాములుగారి విగ్రహమును ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి విగ్రహానికి పుష్ప మాలవేసి జోహార్లు అర్పించారు. చెన్నపురి ఆంధ్ర మహాజన సంఘ కార్యదర్శి శ్రీ సి. రాధాకృష్ణయ్య గారి కోర్కెపై ముఖ్యమంత్రి అమరజీవి విగ్రహానికి మరొక పుష్పమాల వేశారు.

ఆ తరువాత సూర్యోదయం ముఖ్యమంత్రి ఇలా చెప్పారు : "శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహమును ఆవిష్కరించడము గొప్ప అదృష్టముగా భావిస్తున్నాను. అందుకు అవకాశము కలిగించిన వారందరికీ కృతజ్ఞత తెలుపుతున్నాను. విగ్రహము చక్కగా చెక్కారు. జీవకళ ఉట్టి పడుతున్నది. ఈ భవనమును సేకరించుటలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చుకున్నదని నా అభిప్రాయము. దేశానికి ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రము నకు సేవచేశారు శ్రీరాములుగారు. శ్రీరాములుగారి త్యాగ ఫలితముగానే ఆంధ్ర రాష్ట్రము శీఘ్రంగా ఏర్పడింది. శ్రీరాములుగారు నిష్కల్మషమైన దీక్ష గలిగిన కార్యకర్త. దేశము కోసము ఆత్మ త్యాగము చేశారు వారు. ఆత్మార్పణకు మించిన త్యాగము ఉండదు. వారికి శాశ్వత స్మారక చిహ్నము ఏర్పాటు చేసే మార్గములు ఆలోచించాలి. రాతి కట్టడాలు, శిలా విగ్రహాలు స్థాపించినంత మాత్రమున చాలదు. శ్రీరాములుగారి లక్ష్యములను సాధించుటకు కృషి జరగాలి. ఆంధ్ర రాష్ట్రము కేవలం వారి త్యాగము వలనే వచ్చింది. కొంత మందికీ ఈ విషయంలో అనేక అభిప్రాయాలు ఉండవచ్చును. కాని వారి మరణము వల్ల శీఘ్రముగా రాష్ట్రము ఏర్పడింది. వారి త్యాగము దేశాన్ని, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కదిలించి వేసింది.

'ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిన తరువాత ఆంధ్రకేసరి ప్రకాశము పంతులు గారి నాయకత్వము, వారి సేవాభాగ్యములభించింది. నమిష్టిమద్రాస్, ఆంధ్రరాష్ట్రరాజకీయాలు నాకు బాగా తెలుసును. రాష్ట్రము ఏర్పడిన తరువాత ఆంధ్రులు ఒక జాతిగా స్థిరపడగలిగారు. నేను భాషా ప్రయుక్త రాష్ట్రాలు కూడదనే వానిని కాదు. ప్రత్యేక రాష్ట్రం కోసము దేశభక్త కొండ వెంకటప్పయ్య దేశోద్ధారకు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, ప్రకాశం పంతులు గారి లాంటి మహామహా లెందరో పాటు పడ్డారు.

'రాష్ట్రము ఏర్పడిన తరువాత ఆంధ్ర ప్రదేశ్ శీఘ్రంగా అభివృద్ధి అయింది. ఎవరిని కించపరచే ఉద్దేశ్యముతో నేను ఈ విషయం చెప్పడములేదు. శ్రీరాములు గారి లక్ష్యము గ్రామస్వరాజ్యము. గాంధీజీ బోధించినదికూడా అదే. అధికార వికేంద్రీకరణలో ప్రత్యేక రాష్ట్రము ఏర్పాటు ఒకటి. ఆంధ్ర ప్రదేశ్‌లో అధికార వికేంద్రీకరణ అమలు జరుగుతోంది. జూన్‌లో పంచాయతీ ఎన్నికలు జరుగనున్నవి. ప్రజాస్వామ్యం అంటే శాసన సభలకు, పార్లమెంటుకు సభ్యులను ఎన్నుకోవడమే గాదు. పెచ్చువంటికి అధికార బాధ్యతలను పంచడము ప్రజాస్వామ్యము. అందుకు గ్రామం, తాలూకా స్థాయిలో ప్రజలను విశ్వసించాలి. అధికారాలను పప్పగించాలి. రాష్ట్ర స్థాయిలో మంత్రుల కంటె సమర్థతతో పనిచేయగల్గిన వారు ఉన్నారు. శ్రీరాములుగారు ఆంధ్రుల మనస్సులో అచంద్రతారార్కము నిలిచి ఉంటారు. శ్రీరాములుగారి పేరును ఉదహరించకుండా కనీసము లోజుకు ఒక ఉత్తరమైనా నాకు వస్తూ ఉంటుంది. దీనిని బట్టి ప్రజలకు వారివిడల భక్తి వెల్లడి కాగలదు." ప్రతి సంవత్సరము జయంతిని, వర్ధంతిని అవిచ్ఛిన్నంగా జరిపిస్తున్నందుకు పొట్టి శ్రీరాములు మిషన్ సభ్యులను, ట్రస్టును ముఖ్య మంత్రి అభినందించారు.

శ్రావణకుమార చరిత్ర విడుదల

తరువాత శ్రీ కె. సంజీవి నాయుడు గారు శ్రీ వి. సుబ్బరాయగుప్త రచించిన 'శ్రావణకుమార చరిత్ర'ను విడుదలచేశారు. శ్రీ గుప్త ఈ కావ్యమును పొట్టి శ్రీరాములు గారికి అంకితము చేశారు. ఈ గ్రంథము ప్రతివారు చదువ వలసిందని, ఆంధ్ర మహాజనుల ఆదరము పొందగలదని ఆశిస్తున్నామని శ్రీ నాయుడుగారు చెప్పారు.

శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీరాములుగారి ఆత్మబలము, ఆత్మ త్యాగముల్ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమునకు కారణమన్నారు.

శ్రీ యం. లింగమూర్తిగారు పొట్టి శ్రీరాములుగారి జీవితమును యథాతథముగా చిత్రించ వలసిన బాధ్యత ట్రస్టుపైన ఉన్నదని, ఆయనత్యాగము ఎందుకు చేయవలసి వచ్చిందో అవుందు ఇంకా తోలే దని, దాని నిర్మూలనకు కృషి చేయాలని చెప్పారు. రాజకీయాలలో కుళ్లుపోనంత వరకు ఇటువంటి అమర జీవులు ఎందరో రావలసి వస్తుందన్నారు. అనేక సమస్యలు ఉన్నాయి. మద్రాస్‌లో తెలుగు వారికి విద్యా సౌకర్యాలు తక్కువగా ఉన్నాయి. అందుకు అమరజీవులు కావలసిందేనా అవిఆడిగినారు.

శ్రీ మాగంటి బాపినీడు కనీసము వచ్చే ఏడాది నుండి కార్యక్రమం పూర్తిగా తెలుగులో జరిగేట్లు చూడాలని సలహా ఇచ్చారు.

డాక్టరు కె. వి. స్వామి మాట్లాడుతూ మద్రాస్‌లోని ఆంధ్రులు పదవుల కోసము ఆశపడి భాషాభిమానమును వదులుకునే వారున్నారన్నారు. ముఖ్య మంత్రిగా ప్రతి మంగళ శుక్రవారాలకు వచ్చి ప్రథమ కార్యక్రమముగా విగ్రహము ఆవిష్కరించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెలిపారు ఇక్కడి పద్మప్పుడు ఆంధ్ర నాయకులను గౌరవించడము తమ విధిని అల్లాగే ఇక్కడ ఉన్న వారిని వారు గమనిస్తూ ఉండుటము అవసరమని హైదరాబాద్‌లో అల్ప సంఖ్యాకులకు అభిస్తున్న సౌకర్యాలు ఇక్కడ ఉన్న వారికి లభించేటట్లు చూడాలని ముఖ్య మంత్రిని కోరారు. మద్రాస్ ఆంధ్రులకు

దేశపురోభివృద్ధి: బ్యాంకుల కర్తవ్యం

కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం అభిభాషణ

బొంగుళూరు, ఏప్రిల్ 19: బ్యాంకింగు వ్యాపారంలో పురాతన పద్ధతులు పోయి, నూతన భావాలూ, నూతన పద్ధతులు రావాలనీ, దేశీయులు దాచుకొనే డబ్బు దేశాభివృద్ధికి అక్కరకు రావాలనీ కేంద్ర ఉక్కుమంత్రి సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు.

ఒక స్థానిక బ్యాంకువారు ప్రధాన కార్యాలయానికి 12 లక్షలు వెచ్చించి కట్టించిన భవనానికి 'ప్రవేశోత్సవం' జరుపుతూ మంత్రి సుబ్రహ్మణ్యం ఇంకా ఇట్లా అన్నారు: బ్యాంకులు బూరాలు, సెట్టు బడులు ఇచ్చేవ్వడు ఆసామి అస్తిపాస్తులకే ప్రాధాన్యం ఇవ్వరాదు. అతని ఆశయాలు, కొత్త సంస్థలు నెలకొల్పగల శక్తి సామర్థ్యాలు కూడా గమనించాలి. అప్పుడే ప్రజాధనం దేశాభివృద్ధికి అభిస్తుంది.

నూతన భావాలతో వ్యవహరించలేని వారు పది పదిహేనేండ్లు తప్పుకొని, దేశాన్ని ముందుకు పోనివ్వాలి అప్పటికీ వారింకా పాత కొత్త పరిణామాలలో ఇమడవచ్చు.

బ్యాంకులు జాతీయం తమ కర్తవ్యాన్ని గురించి వ్యవహరిస్తే బ్యాంకులను జాతీయం చేయవలసిన అవసరం కలగదు. కాని బ్యాంకులు వ్యక్తి లేదా ముఠా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగపడేట్లయితే జాతీయం చేయటం అనివార్యం అవుతుంది. దేశాభివృద్ధికి విఘాతం దాపరించేస బ్యాంకులు పోవ్వాయి. అయితే వ్యక్తి లేదా ముఠా స్వార్థానికే, ప్రయోజనానికి మితిమీరుగించుకోబడే బ్యాంకులు కూడా పున్నాయి. అందువల్లనే వాటిని జాతీయం చేయాలనే భావం అంకురించింది. బ్యాంకుల ప్రత్యేక ప్రగతి వాటిని నిర్వహించే వారిపై ఆధారపడి ఉంటాయి. ఉన్నవారికే సరిన్ని సౌకర్యాలు, సుఖాలు కలిగించటంకాక, లేమిలో ఆటమటిస్తున్న కోటాను కోట్లకు మాత నావకాశాలూ, నవజీవనం కలిగించాలనే ఆశయంతో అంతా కృషిచేస్తే భవిష్యత్తు భద్రంగా ఉంటుంది.

రాకపోయినా ఇక్కడ ఉన్న వారికి అన్యాయం జరుగకుండా చూడాలన్నారు.

శ్రీ దేసు వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ శ్రీరాములు జన్మించిన ఇంటిని సేకరించుటకు యత్నము జరుగుతోందని అది సఫలీకృతము కాగలదని ఆశిస్తున్నామన్నారు. శ్రీరాములు గారిపేర నగరములో పార్కు ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీయుతులు కేశవలాల్ త్రివేది, బి. ఎస్. శర్మ, శ్రీ పి. బి. సుబ్బారావు సి. గోవిందరాజులు కూడా మాట్లాడారు.

శ్రీ ఆర్. ఆర్. నాథం పొట్టి శ్రీరాములు మిషన్, ట్రస్టులవక్షాన విగ్రహమును చెక్కిన శిల్పి శ్రీ ఎస్. పి. పిళ్లేనుకు 101లు ఇచ్చి సత్కరించారు.

సభా ప్రారంభములో శ్రీ శ్రీనివాస సుప్రభాతం గోష్ఠి, పొట్టి శ్రీరాములు భజన మండలి వారిచే గంటసేపు భజన కాలక్షేపము, చివరికి శ్రీమతి జి. వైదేహి (ఆకాశవాణి) గారిచే భక్తిగీత గానము, సంగీత కచేరీ జరిగింది.

శ్రీ కె. రాధాకృష్ణయ్య చెట్టి వందన సమర్పణ చేసి, సంగీతము పాడిన శ్రీమతి వైదేహి గారిని రజితపాత్ర బహూకరించి సత్కరించారు.

వార్షిక డిపాజిట్ లోక్‌సభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: లోక్‌సభ నేడు ఆర్థికబిల్లును క్లాజువారీగాచర్చిస్తూ సభ్యులు కొత్త ప్రతిపాదనలలో మొదట యూనియుయిట్ డిపాజిట్ పథకాన్ని నివారంగా పరిశీలించారు.

ఈ పథకాన్ని శ్రీ ఎం. ఆర్. మసాని (స్వ. పా) వ్యతిరేకించారు. ఇది నిర్బంధ డిపాజిట్ పథకంకన్నా అధ్వంతర కరంగాఉన్న దని ఆయన అన్నారు. డిపాజిట్, దానిపై ప్రభుత్వం యిచ్చే వడ్డీపైన డిపాజిట్‌ను తిరిగి చెల్లించేటప్పుడు పన్ను విధిస్తున్నారని, ఈ డిపాజిట్లపై యిచ్చే 4 శాతం వడ్డీ బహు స్వల్పమని ఆయన విమర్శించారు.

తాము చెల్లించవలసిన పన్ను మొత్తాలలో అధికభాగాన్ని యునియుయిట్ డిపాజిట్లతో పోసుకోవటానికి అనుమతించవలసిందిగా కళాకారులు, తదితరులకద్దనుండి విజ్ఞప్తులు వచ్చాయని, వాటివల్ల కొత్త పథకం ఎక్కువ రాబడివర్గాలకు సాయపడుతుందని తెలిసిందని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

ఈ పథకానికి సంబంధించిన క్లాజును సభ నిన్న ఆర్థికమంత్రి ప్రకటించిన బిల్లుకు అంశాలలో కూడిన సవరణలలో ఆమోదించింది.

ఉద్యోగులకు యిచ్చే సౌకర్యాల నిమిత్తం బంపిచేసే ఖర్చులో 20 శాతం గరిష్ట పరిమితివరకు పన్నును మినహాయించే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ శ్రీ యు. ఎం. త్రివేది (జ. స.) ఒక సవరణ చేశారు.

కలకత్తాలంటి పట్టణాలలో కంపెనీ విద్యాపాఠులకు యిన్నాణడే ఉచిత నివాసగృహాల అద్దెలు వారి జీతాలలో 20 శాతంకన్నా ఎక్కువగానే ఉంటుందని, ఈ ప్రతిపాదన కంపెనీలకు మంచి నిర్వాహకులు రాకుండా చేస్తుందని శ్రీ త్రివేది అన్నారు.

ఈ పరిమితిని 30 శాతానికి పెంచాలని శ్రీ పి. డి. హిమాత్‌సింగ్‌కా (కాం) సూచించారు.

రాబడిపన్ను చట్టంలోని లోపాలను సవరించటానికి ఈ ప్రతిపాదన ఉద్దేశించిందని శ్రీ కృష్ణమాచారి దీనిని సమర్థించారు.

పెలవులో వెళ్లే యజమానులకిచ్చే ప్రయాణ ఖర్చును ఈ 20 శాతం పరిమితి నుండి మినహాయించే సవరణతో సభ ఈ ప్రతిపాదనను ఆమోదించింది.

బోనస్ వాటాలపై పన్నువిధింపును శ్రీ మసానీ (స్వ. పా), శ్రీ వి. బి. గాంధీ (కాం) వ్యతిరేకించారు. శ్రీ గాంధీ ఒక సవరణ చేశారుకాని సభ ఈ క్లాజును చర్చించినతర్వాత ఆయన తన సవరణను ఉపసంహరించుకున్నారు.

బోనస్‌వాటాలు వాటాదారుని పెట్టుబడికి నిజానికి ఏమాత్రం కలిసిరావని, అట్టివాటాలపై పన్ను విధించటం పెట్టుబడిదార్లకు ఇబ్బంది కల్గిస్తుందని శ్రీ మసానీ అన్నారు. ఇకపై ఏకంపెనీయైనా బోనస్ వాటాలనిస్తుందా అని ఆయన సందేహించారు. కంపెనీలపై మరికొన్ని ఆంక్షలను విధించటానికి మాత్రం పనికిరావ్వే తప్పిస్తా (ప్రభుత్వానికి బహుకొద్ది ఆదాయం మాత్రమే వస్తుందని ఆయన అన్నారు.

ఢిల్లీలో అమెరికా వ్యవసాయమంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: అమెరికా వ్యవసాయమంత్రి శ్రీ ఫ్రీమన్ నేడు ఇక్కడకు వచ్చారు. ఇప్పటి ఆయన వారంరోజులు వుంటారు కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ రావ్ సర్దార్‌సింగ్ ఆయనకు స్వాగతం ఇచ్చారు.

భారతదేశంలోవుండే వారంరోజులలోను శ్రీ ఫ్రీమన్ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్‌తో మంతనాలు జరుపుతారు. సాంద్ర వ్యవసాయం అమలు జరుగుతున్న ప్రాంతంలో పర్యటిస్తారు.

ప్రభుత్వరంగంలో ట్రాక్టర్ల ప్రాజెక్టు

కేంద్రం పరిశీలన : సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: ట్రాక్టర్ల ఉత్పత్తికి ప్రభుత్వరంగంలో ఒక పెద్ద ప్రాజెక్టును స్థాపించాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నది.

జె ళ్ల ఆసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె. ఎస్. రెడ్డి నెల్లూరు జైలు చరిత్రను వివరిస్తూ అప్‌గ్రేడ్ చేయబడిన ఈ జైలులో, ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద ప్రప్రథమంగా ఖైదీలకు వేడిగా స్నానాలగదులు అధునికమైన మరుగుదొడ్లు, సిమెంటు కట్టడాలతో సమకూర్చామన్నారు. నెల్లూరులో ఈ జైలును 1801 లో రెండవతరగని జిల్లా జైలుగా నిర్మించారన్నారు. దీని విస్తీర్ణం 4.46 ఎకరాలు. ఖైదీలు విడుదల అయినతర్వాత మామూలు జీవితం గడపడానికి అనువైన రీతిని జైలులో వచ్చారు నేత వగైరాలకు తోడు, కుట్టువని, వడ్రంగం వగైరాలు కూడా ఏర్పాటు చేయదలచామన్నారు 1961 లో నెల్లూరు సబ్-జైలుకు ప్రత్యేకంగా సూపర్నిటెండెంటును నియమించారు. ఈ జైలులోనివారు శ్రీరంగనాయకులస్వామి అలయం త్రవ్వకం పనిని, జైలు ముందు వంతెనను స్వయంగా నిర్మించారు. దీనినిబట్టి ఖైదీలు ప్రజలకు స్నేహితులేకాని, శత్రువులు కారని ధృవపడుతున్నదన్నారు. ఈ జైలులో ప్రస్తుతం 269 మంది ఖైదీలు వున్నారు. అందులో 62 మంది ఖైదీలు సత్యాగ్రహులు.

ముఖ్యమంత్రి ఈ జైలుకు ప్రారంభోత్సవం చేస్తూ తుంగభద్రకాల్వలు, పోచంపాడు ప్రాజెక్టు ప్రాంతాలలో "బహిరంగ బందిఖానాలను" ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదన్నారు. జైళ్లలో లఘు పరిశ్రమలను కూడా ఏర్పాటుచేసి, ప్రజలను జైళ్లలోనికి ఆకర్షించడానికి కాక, ఖైదీల మనస్సును పనులవైపుకు మరల్చడానికి కృషి చేయాలని కోరారు.

మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తన అధ్యక్షోపన్యాసంలో ఆంధ్రప్రదేశ్‌లో 5-6 వేల మంది ఖైదీలు కలరని, అందులో 200 మంది మాత్రమే వేరాలకు అలవాటుపడిన వారున్నారన్నారు. వేరాల చట్టంలో "కఠిన శిక్ష" అనే పదాన్ని "కాయకష్టం చేయవలసిన బందిఖానా" అని మార్చువేయడం మంచిదని, నేటి పరిస్థితులకు అనుగుణ ఈ నిబంధనల మార్పును గురించి న్యాయశాస్త్రజ్ఞులు పరిశీలించాలనీ కోరారు. బహిరంగ బందిఖానా లన్నింటిని కాల్వల పనులు పూర్తికాగానే వ్యవసాయక కాలనీలుగా మార్చు చేయవచ్చునన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ముందుగా జిల్లా పరిషత్తు కార్యాలయంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

రైల్వేస్టేషనువద్ద కన్యూనిస్టులు ముఖ్యమంత్రికి నల్లబెందలు చూపించారు.

నెల్లూరు కొత్త జైలు

ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, ఏప్రిల్ 19 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నేడిచ్చట నెల్లూరుజిల్లా కొత్త జైలుకు పారంభోత్సవం చేశారు. 520000 రూ.ల వ్యయంతో నిర్మించిన ఈ జైలును కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల ఖైదీలకు (మూడేళ్ల వరకు శిక్ష విధించబడిన 500 మందికి) ఉద్దేశించారు. ఈ జైలులోని సౌకర్యాలు పరిశీలించగా, శాసనసభ్యుల హాస్టలుకంటె బాగా వుందనిపిస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సమావేశానికి న్యాయశాఖ, జైళ్లశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహిస్తూ రాయలసీమలో ఒక సెంట్రల్ జైలును దేశం మొత్తంమీద ఎక్కడా లేని విధంగా నిర్మించాల్సన్న యోచన కలదని చెప్పారు.

జైళ్ల ఆసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె. ఎస్. రెడ్డి నెల్లూరు జైలు చరిత్రను వివరిస్తూ అప్‌గ్రేడ్ చేయబడిన ఈ జైలులో, ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద ప్రప్రథమంగా ఖైదీలకు వేడిగా స్నానాలగదులు అధునికమైన మరుగుదొడ్లు, సిమెంటు కట్టడాలతో సమకూర్చామన్నారు. నెల్లూరులో ఈ జైలును 1801 లో రెండవతరగని జిల్లా జైలుగా నిర్మించారన్నారు. దీని విస్తీర్ణం 4.46 ఎకరాలు. ఖైదీలు విడుదల అయినతర్వాత మామూలు జీవితం గడపడానికి అనువైన రీతిని జైలులో వచ్చారు నేత వగైరాలకు తోడు, కుట్టువని, వడ్రంగం వగైరాలు కూడా ఏర్పాటు చేయదలచామన్నారు 1961 లో నెల్లూరు సబ్-జైలుకు ప్రత్యేకంగా సూపర్నిటెండెంటును నియమించారు. ఈ జైలులోనివారు శ్రీరంగనాయకులస్వామి అలయం త్రవ్వకం పనిని, జైలు ముందు వంత

చెరకు పంపిణీకి న్యాయమైన పద్ధతి

రూపొందించాలని శ్రీ స్వరణ్ సింగ్ సూచన: కంట్రోలు నిలద్రొక్కుకున్నదని వివరణ

కాన్పూర్, ఏప్రిల్ 19: చక్కెర ధరలమీద, పంపిణీ మీద విధించబడిన కంట్రోళ్లు నిలద్రొక్కుకున్నాయనీ, యీ విషయంలో ఎవరికీ ఏవిధమైన సందేహాలకు అవకాశం లేదనీ కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి స్వరణ్ సింగ్ నేడిక్కడ స్పష్టం చేశారు.

చక్కెర పరిశ్రమకు, బెల్లము, ఖండసారి ఉత్పత్తిదారులకు న్యాయమైన పద్ధతిలో చెరకువంపిణీ చేయటానికి ఒక విధానాన్ని రూపొందించవలసి ఉన్నదని చెపుతూ ఫ్యాక్టరీల ఆవసరాలు పూర్తిగా తీరకుండానే యితర వినియోగదారులకు చెరకు ఎందుకు నష్టాయి చేయబడుతున్నదీ పరిశ్రమ ఆత్మస్థైర్యం చేసుకోవాలని ఆయన కోరారు.

భారత చక్కెర సాంకేతిక నిపుణులసంఘం, టక్కెన్ చక్కెర సాంకేతిక నిపుణుల సంఘాల సంయుక్త సమావేశం లో ప్రసంగిస్తూ మంత్రి, పై సూచన చేశారు.

చెఱకు లక్షలాది ఎకరాల్లో పైరవుతున్నదనీ ఆశాజనక చక్కెర ఫ్యాక్టరీలులేని చోటగూడా చెరకు పంపిస్తున్నారనీ ఆయనచెప్పారు. కాబట్టి చెరకు పండించేరాష్ట్రాలు తమకు కావలసిన చెరకును వినియోగించుకొనే యిరుకాదని ఎవరూ వాపోయే వీల్లేదు. బెల్లముతేది ఖండసారిని వినియోగించే గోప్ప ప్రాంతాలుగూడా దేశంలో ఉన్నాయి. అలాంటప్పుడు వారికి వాటిని ఎందుకు లభించజేయరాదో తెలియటం లేదు." అన్నారు. చెరకుధరలు, మేలి రకపు పైరును పండించేటట్లు రైతుకుప్రోత్సాహం కలిగించేగా ఉండటం గూడా అవసరమన్నారు.

పారిశ్రామిక పురోభివృద్ధిని ప్రస్తావించి, చక్కెర విషయంలో గత 30 సంవత్సరాల్లోను లూ పరిశ్రమ బహ్మాండంగా విస్తరించబడ్డదని మంత్రి తెలిపారు ఈ 15 సంవత్సరాల్లోనే ఉత్పత్తి మూడురెట్లు పెరిగిందన్నారు.

దక్షిణాదిలో సత్వర అభివృద్ధి

ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో లూ విస్తరణ భారీఎత్తున శీఘ్రంగా అభివృద్ధి పొందింది శ్రీ స్వరణ్ సింగ్ తెలిపారు.

ఒక్కచెరకు ధరకిందనే చెరకు పండించే వారికి ఏటా రు 150 కోట్లు దాకా చక్కెర పరిశ్రమ చెల్లిస్తున్నది. కేంద్ర రాష్ట్ర బజాలకు ఏడాదికి సుమారు రు 90 కోట్లు ఆదాయం మూసిస్తున్నది. గత మూడుసంవత్సరాల్లోను అది సంపాదించిన విదేశీ ద్రవ్యం గూడా పెద్ద మొత్తంలోనే ఉంది. "అని మంత్రి చెప్పారు.

ఉత్తరదేశంలో చక్కెర పరిశ్రమకు సహాయకంగా లూ క్రింది చర్యలను సూచించారు. మనకున్న ఎకరానికి కనీసం 20 టన్నులు పండేటట్లు చెరకు ఉత్పత్తిని పెంపొందించాలి.

ఫ్యాక్టరీలకు, బెల్లము ఖండసారి ఉత్పత్తిదారులను న్యాయమైన పద్ధతిలో చెరకువంపిణీ అయ్యేటట్లు చూడాలి. చెరకు పంపించేవారిని చక్కెర పరిశ్రమను నికరలాభంలో అభివృద్ధి పరచటం ద్వారా ఆ ఉభయుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలి.

చెరకు వినియోగం అత్యుత్తమంగా జరిగేటట్లు యంత్రాలను కర్మాగారాలను ఆధునిక పద్ధతిలో వ్యవస్థీకరించాలి. అని శ్రీ స్వరణ్ సింగ్ సూచించారు. దేశంలోని కొత్తజాతులు పాంకేతికులు, పౌరులు చక్కెర పరిశ్రమ సమస్యలను పరిష్కరించటానికి సమైక్యంగా కృషిచేయాలని జపోర వ్యవసాయశాఖ మంత్రి విజ్ఞప్తి చేశారు.

దేశంలో పిచ్చిమయము, ఎగుమతి సామర్థ్యశాల దృష్ట్యా చక్కెర ఉత్పత్తి, అవసరాలను మించకుండా ఉన్నదనీ, సమస్థితిని సాధించాలంటే వ్యవసాయము, పరిశ్రమలు, పరిశోధన, శాస్త్రీయ సాంకేతిక వ్యవహారాలను సమ్మేళన చేయాలని ఆయన సూచించారు.

జాతీయ చక్కెర పరిశోధన కేంద్రం రజతోత్సవాల సందర్భంలో ఏర్పాటైన 28 సంవత్సరాల్లో ప్రసంగిస్తూ శ్రీ స్వరణ్ సింగ్ పై విధంగా చెప్పారు.

సర్దార్ బహదూర్ ఖాన్ సంకల్పం

పార్లమెంటరీ రంగంనుంచి విరమిస్తారట

రావల్పిండి, ఏప్రిల్ 19: పాకిస్థాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ సోదరుడు, ఆయన పార్టీ పాక్ పార్లమెంటులో ప్రతిపక్షనాయకుడు సర్దార్ బహదూర్‌ఖాన్, తాము రాబోవే ఎన్నికలకు నిలబడబోవడం లేదని, ఈ పార్లమెంటు వ్యవధి అంతం అయిపోయిన తర్వాత చేతు పార్లమెంటరీ జీవితంనుంచి విరమించుకోవాలనుకున్నారని నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

అయితే అవధికార ముస్లిం లీగులో సాంఘిక సభ్యత్వాన్ని వదులుకోను, పోతే ఫిబ్రవరి ఇవ్వబడు పార్లమెంటరీకంగంనుంచి విరమించే నిర్ణయాన్ని చేసుకోవలసి వచ్చిందని ఆయన ఇందులో తెలియజేశారు.

వూర్తిస్వేచ్ఛతో పార్టీలో అంతర్గత చర్చలు

పరిష్కార మార్గంగా సంబూద్రిపాద్ సూచన

త్రివేంద్రం, ఏప్రిల్ 19: మధ్యస్థ వర్గానికి చెందినవారి సమక్షంలో అతివాదులు-మితవాదుల మధ్య పూర్తి స్వేచ్ఛతో అంతర్గత చర్చలకు పార్టీనాయకత్వం అనుమతినిస్తే పార్టీలో విభేదాలు తొలగిపోగలవని మధ్యస్థవర్గ ప్రముఖుడు శ్రీ ఇ. ఎం. ఎస్. సంబూద్రిపాద్ నేడు సూచించారు. అధిక సంఖ్యాకుల నిర్ణయానికి ఉభయ వర్గాలు బద్ధులై వుండాలన్నారు:

విశేషరులతో మాట్లాడుతూ శ్రీ సంబూద్రిపాద్ ఇట్టి చర్చలకు వీలుగా పార్టీ నాయకత్వం ముందుగా తాము ఇటీవల తీసుకున్న క్రమశిక్షణ చర్యలను రద్దుచేయవలసి స్థాయిలో జరుగనున్న పార్టీకాంగ్రెసుకు పత్రాలను రచించేందుకు అందరి ఆమోదం పొందే సంధానాన్ని చేయాలని, నభ్యత్వ పునరుద్ధరణకు అనుమతించాలని, కోరారు. 32 మందిని సస్పెండు చేస్తూ ఆమోదించిన తీర్మానానికి ఆనలు ఎంతమంది ముఖ్యులో, ఎందరు తాటస్థ్యం వహించారో, తెలుపలేదని, అసమావేశంలో పాల్గొన్న 64 మందిలో అధికసంఖ్యాకులు తటస్థంగా వుండిపోయారని చెప్పారు. పార్టీ నిబంధనావళి ప్రకారం ఇట్టి తీర్మానాలకుగట్టి మెజారిటీ అవసరమని వివరించారు. 1950-51 లో ఇలాగే ఒక పరిస్థితి ఏర్పడగా, పార్టీ సూత్రాలకు విరుద్ధంగా ప్రవర్తించిన డాంగే, అజమ్‌ఘోష్ లపై చర్య తీసుకోలేదని చర్చలు జరిపి రాజీ కుదుర్చుకోవడం జరిగిందని అన్నారు. పార్టీలో విచ్ఛిన్నక చర్యలను డాంగే అధ్యర్యాన మితవాద ముఠాయే ప్రారంభించింది తెలిపారు. సజానికి ఉభయవర్గాలు పరస్పరాలు చేశాయని అందుకే అంతర్గత చర్చలు అవసరమని చెప్పారు. రాజీకి అవకాశాలున్నవన్నారు. విభేదాలు పెక్కు సంవత్సరాలుగా కలవని, అంతర్జాతీయంగా వచ్చిన సిద్ధాంత విభేదాలతో ఇక్కడ కూడా ఇవి తీవ్రస్థాయికి చేరాయని తెలిపారు. పార్టీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోదలచామని, జూన్‌లో మళ్లీ పరిస్థితిని సమీక్షిస్తామని చెప్పారు. డాంగే నాయకల్వాన్ని త్రోసిపుచ్చవలసిందిగా పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పక్షే ఏడాది కేరళలో జరుగనున్నవున్న ఎన్నికలు వాయిదా వేయరాదని సూచించారు. మితవాదులలో కనిన కార్యక్రమ ప్రతిపాదికపై సహకారం చెరవడానికి వీలు కలదని చెప్పారు.

బీహార్-యు.పి. ల మధ్య కొత్త రైలుమార్గం

ఉపరాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

ఘుర్కా, ఏప్రిల్ 17: ఉత్తరప్రదేశ్‌లోని ఘుర్కాను, బీహార్‌లోని గార్వాలోర్డ్సులో కల్పుతూ నిర్మింపబడిన 163 కిలోమీటర్ల కొత్త రైలుమార్గానికి ఉప రాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

దీని నిర్మాణానికి 21 కోట్ల 33 లక్షలు ఖర్చయింది. పై రెండు రాష్ట్రాలలోను వెనకబడిన ప్రాంతాలకు సహాయకారిగా వుండటమే గాక, ఈ కొత్త మార్గం ముఖ్యమైన ఖనిజాల రవాణాకు, ముఖ్యంగా బొగ్గురవాణాకు ఎంతో ఉపయోగపడుతుంది.

ఈ కొత్తమార్గం ద్వారా ఉత్తర, పశ్చిమ మధ్యభారత భూభాగాలకు బొగ్గు బాగా సరఫరా అయి, ఆ ప్రాంతాలలో పరిశ్రమల అభివృద్ధికి దోహదం లభిస్తుందని ఈ సందర్భంలో ఉప రాష్ట్రపతి డా॥ హుస్సేన్ అన్నారు.

బీహార్ కాంగ్రెస్ అధ్యక్షపదవి

పాట్నా, ఏప్రిల్ 19: బీహార్ ప్రదేశ్‌కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడుగా శ్రీ పండిత్ రాజేంద్రమిశ్రా ఎన్నిక అయినారు.

పండిత మిశ్రా అధికారవర్గం ప్రతినిధి. ఈయనకు పోటీగా శ్రీ కృష్ణకాంతసింగ్ నిలబడ్డారు. పండిత్ మిశ్రా 25 వోట్లుతేడాతో నెగ్గారు.

భూటాన్ ప్రధానికి దహన సంస్కారం

గాంగ్టోక్, ఏప్రిల్ 19: హత్యకావింపబడిన భూటాన్ ప్రధాని శ్రీ దోర్జీ దహన సంస్కారం నేడు జరిగింది. చితాభస్మాన్ని తింపువదిలో నిమజ్జనం చేశారు.

దహనసంస్కారం జరగడానికి ముందు శ్రీ దోర్జీ భౌతికదేహంపై రాష్ట్రపతి డా.రాధాకృష్ణన్, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, పశ్చిమబెంగాలు గవర్నరు కుమారి పద్మజా నాయుడు తరఫున శ్రీ మతి లక్ష్మీమీనన్ పూలమాలలు వుంచారు.

శ్రీ దోర్జీ అంత్యక్రియలు భూటాన్ రాజధాని తింపూలో జరిగాయి. ఆ కర్మకాండకు మహారాణి, మహారాజు హాజరైనారు.

ఈ నెల 16 వ తేదీన రాష్ట్రపతి భవన్ (న్యూఢిల్లీ)లో జరిగిన భారత రెడ్‌క్రాస్ సంఘం, "సెయింట్‌జాన్ అంబులెన్సు అసోసియేషన్" వార్షిక సర్వసభ్య సమావేశానికి రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ అధ్యక్షత వహించి, మానవసేవ చేసిన రెడ్‌క్రాస్ కార్యకర్తలకు ఫ్లారెన్స్ నైటింగేల్ పతకమును, రెండు రెడ్‌క్రాస్ స్వర్ణపతకాలను ప్రదానం చేశారు.

ప్రధాని నెహ్రూతో సాదిక్ సమాలోచనలు

ప్లెబిసైట్ కోరేవారిదొక పెద్ద సమస్య ఏమీ కాదని నిబ్బరం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: కాశ్మీర్ ప్రధానిజి.ఎం. సాదిక్ నేటి సాయంత్రం ప్రధాన మంత్రి నెహ్రూను కలుసుకొని గంటన్నరసేపు సమాలోచనలు జరిపారు. ఈ సమాలోచనలు రేపు కూడా జరుగుతాయని తెలిసింది.

ఈ సమావేశానంతరం పత్రికాప్రతినిధులు వెళ్లి కలుసుకోగా శ్రీ సాదిక్ ఇట్లా అన్నారు: కాశ్మీర్‌లో ప్లెబిసైట్ గురించిగానీ, మరొక మార్పాంతరం గురించిగానీ ప్రభుత్వం ఆలోచించనేలేదు. మేము సహించిన వైఖరికి మార్పాంతరం అనేదిలేదు.

శ్రీ సాదిక్ శ్రీయుతులు లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నందా, యశ్వంతరావ్ చవాన్‌లనుకూడా విడివిడిగా కలుసుకొని మాట్లాడారు. కాశ్మీర్‌లో ప్లెబిసైట్ కోరే వారివంఖ్య ఏమంత పెద్దదికాదనీ, షేక్ అబ్దుల్లా విడుదలలో వారిగొంతు కొంచెం ఎక్కువగా వినబడుతున్నదనీ, వారివల్ల ముప్పేమీ వుండదనీ శ్రీ సాదిక్ వారికి చెప్పినట్లు తెలిసింది. అక్కడ ఏవిధస్థితి ఏర్పడినా ఎదుర్కొనగలమనే ధైర్యం తమకు పూర్తిగా కలదనికూడా ఆయన అన్నారట.

షేక్‌అబ్దుల్లాకు జరిగిన స్వాగతవిధ్వంసాలు ప్లెబిసైట్ కోరేవారి బలానికి నిదర్శనమని తాము భావించటంలేదని శ్రీ సాదిక్ పత్రికల వారితో అన్నారు. అక్కడ ప్లెబిసైట్ కోరిక మహాఅయితే 'ఒక వర్గానికి' చెందినదని ఆయన అన్నారు.

శ్రీనగర్‌లో షేక్‌కు స్వాగతమివ్వటానికి చేరిన జనం సంఖ్యను ఒక విశేషరీతిగా శ్రీ సాదిక్ ఇట్లా అన్నారు: కాశ్మీర్ లోయలోవున్న జనం ఇంకా ఎంతోమంది వున్నారు. శ్రీనగర్ లోయకాదు. పైగా ఆ పద్నినజనం అంతా ప్లెబిసైట్ కోరేవారేనని అనుకోరాదు.

కాశ్మీర్ భారత్‌లో చేరటం జరిగిపోయింది. దానిపై కాశ్మీరీలు తమ అభిప్రాయాన్ని ఇదివరకే ప్రకటించారు. దీనిని తిరగదోడడమనేది లేదు.

'ప్లెబిసైట్ గురించి మాట్లాడ నివ్వరాదు'

భారతదేశంలో కాశ్మీర్ చేరిక తిరుగులేనిది కాబట్టి ఈ విషయమై ప్లెబిసైట్ గురించి ఎవరినీ మాట్లాడనివ్వరాదని బెంగాల్‌రాష్ట్ర హిందూ మహాసభవారు కోరారు.

హిందూమహాసభ శాఖలన్నీ నేడు 'కాశ్మీర్ దినం' జరిపాయి. ఆ సందర్భంలో జరిగిన బహిరంగసభలో బెంగాల్‌శాఖవారు, షేక్ అబ్దుల్లా రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడకుండా నిరోధించాలనికూడా కోరారు.

చైనీయులకు సింహాళం చెంపపెట్టు

పెకింగ్ రెండు కమ్యూనిస్టు పార్టీలవాదం ఖండన

మాస్కో, ఏప్రిల్ 18: సీలోన్ కమ్యూనిస్టుపార్టీ కార్య కలాపాల్లో చైనీయుల జోక్యాన్ని ఖండిస్తూ సింహళపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కుయ్‌వెమన్ ప్రాసిన ఒక వ్యాసాన్ని 'ప్రావ్దా' నేడు ప్రకటించింది.

సింహళపార్టీ ఏడవ మహాసభపై వ్యాఖ్యానిస్తూ, పెకింగ్ అనుకూలశక్తులు పార్టీలో కొనసాగించిన "ఎత్రోహ" చర్యలను ఖండించి ఉన్నారు.

శ్రీ కుయ్‌వెమన్, సోదరపార్టీల మహాసభ నొకదానిని కొత్తగా ఏర్పాటు చేయాలని కోరుతూ "పార్టీ నిజమైన మహాసభ ఏదో నాయకులెవరో పార్టీ సభ్యులెవరో నిర్ణయించేది సింహళ కమ్యూనిస్టు పార్టీగాని పెకింగ్ కాదని చైనా ప్రచారవాదులకు చెపుతున్నాను" అన్నారు.

సామ్రాజ్యవాదుల "రెండుచైనాల" సిద్ధాంతాన్ని సింహళ కమ్యూనిస్టులు ఎన్నడూ అంగీకరించి ఉండలేదు. అదేవిధంగా సింహళంలో రెండు కమ్యూనిస్టుపార్టీలు ఉన్నాయనే పెకింగ్‌వాదాన్ని మేమెన్నటికి గుర్తించము." అని శ్రీ కుయ్‌వెమన్ తమ వ్యాసంలో నొక్కివక్కాణించారు.

హిందీ అధ్యాపకుల కొరత తీర్చడంలో కేంద్రం ఆసక్తి

పూర్తిసహాయం చెయ్యగలమని రాజధానిలో భక్తదర్శన్ హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాదు, ఏప్రిల్ 20: హిందీ అధ్యాపకుల కొరతను తీర్చడానికిగాను కేంద్ర ప్రభుత్వం సహాయం చెయ్యడానికి సిద్ధంగా వున్నదని, ఈ విషయంలో 100 శాతం గ్రాంటుఇవ్వడానికిఉత్సాహపడుతున్నదనీ, ఈ అవకాశాన్ని హైద్రాబాదు హిందీప్రచారసభ, రాష్ట్రప్రభుత్వము సద్వినియోగం చేసుకోగలవని ఆశిస్తున్నానని కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ నిన్న సాయంత్రం ఇచ్చట వెల్లడి చేశారు.

హైదరాబాదు హిందీ ప్రచారసభ వారు గనుక కేంద్రం ఇచ్చే సహాయపు మొత్తాలను త్వరితగతిని ఉపయోగించేపక్షంలో ఈ సభకు ఇంకా ఎక్కువగా అదనపు గ్రాంట్లను మంజూరు చేయడం జరుగుతుందనికూడా ఆయన తెలియజేశారు.

పరోజనికేసి హాలులో నిన్న సాయంత్రం హైద్రాబాదు హిందీ ప్రచారసభ స్వాత కోత్సవం జరిగింది. శ్రీ భక్తదర్శన్ స్వాతంత్ర్యోపన్యాసం ఇచ్చారు. పండిట్ నరేంద్రజీ స్వాగతోపన్యాసం ఇచ్చారు. శ్రీ గోపాలరావు అప్పంగికర్ వార్షిక నివేదిక పఠించారు. శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకృత కేంద్ర ఉపమంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

కేంద్ర ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ తమ ప్రసంగంలో ఇంకా ఇట్లా అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో హిందీ అంటే ఎటువంటి ప్రతికూల్యము లేదు. పాఠశాలలలో హిందీ బోధనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంచి అవకాశాలను సాకల్యాలను కల్పిస్తున్నది. అయితే ఇతరదేశ భాషలకు దెబ్బ తగిలే విధంగా హిందీ వ్యాపకంకోసం కృషిజరగరాదు. అన్నివర్గాలను ఒక్క త్రాటిమీదకు తీసుకువచ్చేందుకు హిందీ ఉపయోగపడాలి. ప్రజలు ఉపయోగంగా పుండేవిధంగా వారి విధానం వంటిదిగా హిందీ వుండాలి.

"దేశంలో దాదాపు అన్నిభాషలుసంస్కృతంలోంచి ఉద్భవించాయి అందువల్ల ఇవి అన్నీ సౌందర్యంకల భాషల వంటివి. హిందీవానిలో పెద్దక్కవంటిది. అందువల్ల హిందీని నాయుక స్థానంలోవుంచి, దేశంలో అన్ని భాషలు ఒక సంయుక్త సంఘటనగా ఏర్పడాలి. హిందీ వాదులు గూడా దేశభాషల అభివృద్ధికి కృషి చెయ్యాలి."

"హిందీభాషే తరులలో హిందీ అంటే అసక్తి పుట్టేందుకు కేంద్ర విద్యాశాఖ ఎంతో ప్రయత్నిస్తున్నది. ఇందుకోసం ఎన్నో చర్యలను అమలు జరుపుతాడు."

హిందీ ప్రాంతాలలో దక్షిణాది భాషలలోని గ్రంథాలను ప్రజలు చదువుకునేందుకు వీలుగా హైద్రాబాదు హిందీ సభవాటిని హిందీలిపిలో ప్రకటించడం బాగుంటుంది.

ఇప్పుడు ఇక్కడ డిగ్రీలు పుచ్చుకున్నవారు హిందీ ప్రచారాన్ని రైతుకార్యంగా భావించి వ్యవహరించాలి అన్నారు.

సహకార సేద్యంవల్ల భారత్‌లో మంచి ఫలితాలు కల్గాయట

టోక్యోలో ఇందిరాగాంధి ప్రసంగం: బడుగు దేశాలలో సత్వరాభివృద్ధి ఆవశ్యకతపై వివరణ

టోక్యో, ఏప్రిల్ 19: అభివృద్ధిచెందుతున్న బడుగు దేశాలలో అభివృద్ధి ప్రగతిని గూర్చి తగినంత శ్రద్ధ వహించని పక్షంలో ఆగ్నేయ ఆసియాలో అతి తీవ్రమైన పరిస్థితి ఏర్పడగలదని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇచ్చట ఒక హెచ్చరిక చేశారు.

నేడు ఇచ్చట లగ్నేయ ఆసియా మండలి స్థాయి సహకార మహాసభ ప్రారంభమైంది. అందులో శ్రీమతి గాంధి మాట్లాడారు. ఆగ్నేయ ఆసియా జాగరితం అయింది. అందువల్ల అభివృద్ధి ప్రగతిని గురించిన శ్రద్ధ అవసరమవుతున్నది అని ఈమె ఈ సందర్భంలో అన్నారు.

సహకారసంస్థల కార్యకలాపాల ద్వారా ఆసియా ఖండం అభివృద్ధికి దోహదాన్ని కల్పించడం ఈ మహాసభ లక్ష్యం. ఇరవై అంతర్జాతీయ సహకార సంఘటన (ఇ. సి. ఏ.) అధ్వర్యంలో జరుగుతున్నది. శ్రీమతి గాంధి ఈ సంఘటన అధ్యక్షులు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ ఆమె ఇంకా ఇట్లా అన్నారు: భారతదేశంలో సహకార వ్యవసాయంవల్ల అప్పుడే కొన్ని సత్ఫలితాలు కన్పించాయి. అయితే ఇది కమ్యూనిస్టు దేశాలలోని సమిష్టి వ్యవసాయాన్ని పోలిందికాదు. కొందరు ఇది అటువంటిదేనని నిరూపించినప్పటికి ప్రయత్నం చేస్తున్నారు. కాని అది సరికాదు.

"ప్రపంచంలో ధనికదేశాలు తాము దాతలమని, సహాయం పుచ్చుకుంటున్న దేశాలు ప్రలి గృహీత్య దేశాలని భావించడం తగదు. బడుగుదేశాలలోని ముడిపదార్థాలు, ధనిక దేశాలలోని పరిశ్రమలకు ఎంత అవసరమో ఇక్కడ వివరించనవసిన పనిలేదు. ఇప్పుడు ఈ ముడిపదార్థాలకు మంచి ధరలను రాబట్టటంలోని సాధ్యాసాధ్యాలను గురించి ఈ సదస్సు ఆలోచించవలసి వుంది."

ఈ మహాసభకు భారతదేశం తరఫున శ్రీ ఎస్. బి. మిశ్రా నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం పాల్గొంటున్నది.

లావోస్‌లో తిరుగుబాటుకు పాశ్చాత్య అగ్రరాజ్యాల నిరసన

సౌవన్నఫౌమా ప్రభుత్వమే ఇంకా ఉన్నట్లు ప్రకటన: జెనీవా ఒప్పందాల రక్షణకు కృతనిశ్చయం

వియన్‌టియేన్, ఏప్రిల్ 19:

లావోస్‌పై జెనీవాలో జరిగిన మహాసభ సహఅధ్యక్షి ప్రతినిధులు బ్రిటిష్ ఫార్టి డి సిపలుర్స్, సోవియెట్ రాయబారి నేటి మధ్యాహ్నం అంతర్జాతీయ యుద్ధ పర్యవేక్షకసంఘం సభ్యులు ము రిసికలునుకొని లావోస్‌లో మితవాదవర్గబలాల తిరుగుబాటువల్ల ఏరపడిన పరిస్థితిపై చర్చించారు.

సౌవన్నఫౌమా ప్రభుత్వాన్ని కూలద్రోసిన విప్లవసైనికవర్గం నాయకుడు జనరల్ కౌప్రాసిత్‌ను పాలకునిగా గుర్తించరాదని ఆ ఐదుగురు అభిప్రాయపడినట్లు దౌత్యవర్గాల ద్వారా తెలియవచ్చింది. లావోస్‌లో మితవాదవర్గం అధికారం చేజిక్కించుకోడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

ఇప్పటి సమావేశమైన ఐదుగురు ప్రముఖులు సౌవన్నాఫౌమా రాకుమారుడే రాజ్యాంగరీత్యా ప్రధానిగా భావించి ఆయనతో సంభాషించదలచినట్లు తెలుస్తున్నది. జనరల్ కౌప్రాసిత్‌తో సరాసరి రాయబారాలు జరపరాదనికూడా వారు యెంచివారట.

సౌవన్నాఫౌమా రాజీనామా యిచ్చినట్లుగా వెలువడిన రేడియో ప్రకటనసుకూడా, ప్రధానిని చూచేవరకు గుర్తించరాదని వారు అంచనట్లుకూడా తెలియవచ్చింది.

ఐదుగురు రాజకీయనేతలు జనరల్ కౌప్రాసిత్‌కు తమ సైనిక సహకారులు ద్వారా కబురుపంపి సౌవన్నాతో గోష్ఠిని ఏర్పాటు చేసుకోగలరని అనుకొంటున్నారు. తటస్థవర్గ మంత్రులు జాడకూడా అదేవిధంగా తెలుసుకొనే యత్నిస్తారు.

అమెరికా వైఖరి

అమెరికా విదేశాంగశాఖ ఒక ప్రకటనచేస్తూ 1962 లో జరిగిన జెనీవా ఒప్పందాన్ని, రాజ (ప్రభుత్వాన్ని తాము బలపరచగలమని చెప్పారు.

లావోస్‌లో పరిస్థితి కుదుటపడడానికి తొలి చర్యగా తటస్థులను వెంటనే విడుదల చెయ్యవలసిందిగాకూడా కోరబోతున్నామన్నారు.

బ్రిటన్ అభిప్రాయం

లావోస్‌లోతిరుగుబాటు బ్రిటన్‌కుకలవిసేసిందని లండన్‌లో విదేశాంగశాఖ కార్యాలయం ప్రకటించింది. మూడువర్గాల నాయకులమధ్య సంప్రతింపులు విఫలమైనందుకు విచారం వెల్లడించింది.

లోవోస్‌లో విప్లవ సైనికవర్గం అధికారం చేజిక్కించుకోడం 1962 లో జరిగిన జెనీవా ఒప్పందాలకు విరుద్ధమనికూడా బ్రిటిష్ ప్రభుత్వం ఆదివారంనాడు ప్రకటించింది.

జెనీవా మహాసభ సహఅధ్యక్ష ప్రతినిధిగా బ్రిటన్ విదేశాంగమంత్రి శ్రీ ఆర్.ఎ. బట్లర్ లావోస్ సమస్యకు సంబంధించిన ఇతర ప్రభుత్వాలతో సంప్రతించగలరనికూడా ప్రకటన వెలువడింది.

1962 జెనీవా ఒప్పందాలనే అమెరికా ప్రభుత్వం పూర్తిగా బలపరచగలదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ రిచర్డ్‌సిలిస్ప్ ప్రకటించినట్లు వాషింగ్టన్ వార్త.

ఫ్రాన్సు వైఖరి

లావోస్‌లో శాంతిభద్రతల రక్షణకుగాను సంకీర్ణప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటుచెయ్యక తప్పదని ప్రెంచి విదేశాంగశాఖ కార్యాలయ ప్రతినిధి పాడోల్ ప్రకటించారు. సౌవన్నఫౌమా ఆరెస్టుపట్ల తీవ్రమైన సంభ్రమాశ్చర్యాలను ఆయన ప్రకటించారు.

అమెరికాపై విమర్శ

లావోస్‌లో అమెరికాబంట్లు తిరుగుబాటు యత్నం సాగించినట్లు కమ్యూనిస్టు పత్రికట్ లావో రేడియో ప్రకటించిందని సమచైనా వార్తాసంస్థ తెలియచేసింది.

అమెరికా సామ్రాజ్యవాదులు, వారిఏజెంట్లు విద్రోహకర చర్యం ఫలితమే తిరుగుబాటు అని కూడా రేడియో ప్రకటన నిమర్శించిందట.

సంకీర్ణ ప్రభుత్వం కొనసాగింపు

కమ్యూనిస్టు అనుకూల నాయకుడు క్యాసొ నొకాంగ్ ఒక ప్రకటన లావోస్‌లో సంకీర్ణప్రభుత్వం యింకా అధికారంలో వున్నట్లు, దానిని ఎన్నికైన ఒత్తిడితోను రద్దుగావించలేదని పేర్కొన్నట్లు ఉత్తర వియత్‌నామ్ వార్తాసంస్థ ఒక వార్తను ప్రచారంచేసింది. ఆయన ప్రకటనను బహిరంగ లావోస్ తిరుగుబాటుకు సంబంధించి సంతవరకు కేవలం—"మామూలు పొరుడేకాని" మరెట్టి సంబంధం కలిగివున్నట్టివాడు కాదని వియన్‌టియేన్‌లో దక్షిణపక్ష వర్గాలవారు అన్నారు.

విప్లవనాయక సంఘంలో 76 మంది సభ్యులు వున్నారట.

అధికారం మార్పు పిమ్మట సౌవన్న ప్రకటన

సౌవన్న క్రింది ప్రకటన చేసినట్లు వియన్‌టియన్ రేడియో తెలియజేసింది.

"సంకీర్ణ ప్రభుత్వం మాజీఅధినేతగా నేను జాతీయసైన్యం విప్లవనాయక సంఘం అధినేతలో సంభాషణలు జరిపాను నా ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి త్రైపాక్షిక చర్చలలో ముందుకు సాగలేదు.

"సమన్వయము పనిచ్చకుండలేకపోతే నేను గద్దెనుంచి దిగి మరొకరికి అవకాశ మిస్తానని అదినుంచీ చెబుతూ వున్నాను. నా సంభాషణల పిమ్మట విప్లవనాయక సంఘం అధికారం చేజిక్కించు కొన్నందువల్ల నేను రాజీనామా చేసిన అధికారాలమధ్యసంఘటన చేస్తున్నాను."

స్వర్గీయ సిసవాంగ్ వాంగ్‌రాజకుమారుడు సౌవన్న లావోస్‌కు నాలుగు పర్యాయాలు ప్రధానిగా వున్నారు.

సైనిక విమానాలు ఢీ

విల్మింగ్టన్ (డెలావేయా), ఏప్రిల్ 19: అమెరికాపైన్యం తాలూకు రెండు రవాణా విమానాలు నేడు ఆకాశంలో ఢీకొట్టుకున్న కారణంచేత వాటిల్లిన ప్రమాదంలో 17 మంది చనిపోయారు. బ్రతికిన ఒక్కవ్యక్తి గాలిగుమ్మటం వేసుకు బయటపడ్డాడు.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

(రిజిష్టర్డు ఆఫీసు: 11/526, కంటోన్‌మెంట్ రోడ్, మచిలీపట్నం)
సెంట్రల్ ఆఫీసు: హైదరాబాద్ (ఏ. పి.)

మా 81 వ బ్రాంచి పామిడిలో

(అనంతపురం జిల్లా)



తే 29-4-64 దిన
ఉదయం 10.30 గంటలకు

అనంతపురం జిల్లా కలెక్టరు
శ్రీ యం. యం. హక్ గారిచే తెరువబడును.

ఈ బ్రాంచి విదేశమారకముతోసహా అన్నిరకముల బ్యాంకింగ్ వ్యాపారములు నేయును

కె. యస్. దత్ చేర్మన్ | బి. ఆర్. భగవత్ జనరల్ మేనేజరు.

ఇప్పుడే వెలువడినది: వెల: రు. 0-65 న. పై॥

ఎన్నికల నిబంధనలు

(ఆంధ్రప్రదేశ్ పంచాయితీ చట్టము 1964)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయితీరాజ్
చే ప్రచురింపబడినది

రాబోవు పంచాయితీ ఎన్నికలకు ప్రమాణికమైన గైడు

కొద్దిప్రతులు మాత్రము దొరుకును:
కలెక్టర్లందరి వద్దను,
జిల్లా పంచాయితీ ఆఫీసర్లవద్దను,
డివిజనల్ పంచాయితీ ఆఫీసర్ల వద్దను, మరియు
ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు (పంచాయితీ) వద్దను లభించును.

లేక మీయొక్క ఆర్డరులను ది ఆఫీస్ సెక్రటరీ,
ఎ. పి. స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయితీ రాజ్,
5-9-32/3, బషీర్ బాగ్, హైదరాబాద్,కు పంపండి.

నిదురలకు నిదురుచూడండి:
ఆంధ్రప్రదేశ్ పంచాయత్

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ నిజవైశాఖ శుద్ధ దశమి 1964 సం॥ ఏప్రిల్ 21 మంగళవారం
సం॥ దశమి సా. 7-30; మఘ తె. 5-3; పర్వమి సా. 4-52 ల 6-30 కు.
శు॥ ఏకాదశి ఏప్రిల్ 22 బుధవారం
బు॥ ఏకాదశి సా. 7-26; పూర్వాషాఢ తె. 5-49; పర్వమి సా. 1-18 ల 2-57 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నా సేయుకునికి
పరాయణము నరమధర్మసర్వస్వములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి నం॥ నిజవైశాఖ శుద్ధ దశమి
మంగళవారం

లావోస్‌లో తిరుగుబాటు

లావోస్‌లో మితవాద వర్గం సైన్యాలు ఆకస్మికంగా తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని కైవసం చేసుకుని ప్రధాని సౌవన్నఫూమాను నిర్బంధంలో ఉంచాయన్న వార్త ప్రపంచానికి ఆశ్చర్యాన్ని ఆగ్రహాన్ని కలిగిస్తుందనడంలో సందేహం లేదు. ఈ తిరుగుబాటు కు కారణాలేమైనా, దీన్ని లేవదీయడానికి బాధ్యులెవరైనా, దీనిఫలితాలు లావోస్‌లోనూ, ఇతరత్రానూ తీవ్రంగా ఉండక తప్పదు.

లావోస్‌లో సౌవన్నఫూమా ప్రభుత్వం ఏర్పడి 22 మాసాలు మాత్రమే అయింది. త్రివిధ వర్గాల మధ్య సైనిక సంఘర్షణలతో లావోస్ సంక్షోభంవాలై ఉన్న పరిస్థితిలో ఎట్టకేలకు 'జెనీవా' రాజ్యాల సమావేశం ఫలితంగా 1962 లో అతివాద మితవాద తటస్థవర్గాల మధ్య ఒక ఒప్పందం కుదిరి సౌవన్నఫూమా ఆధ్వర్యాన ఈప్రభుత్వం ఏర్పాటైంది. ఆ తరువాత తటస్థ వర్గంలో అంతఃకలహాలూ లేర్పడి పాథెట్ లావోలతో సైనిక సంఘర్షణలకు దారితీసినా అంతర్జాతీయ కంట్రోల్ కమీషన్ కృషి ఫలితంగా కొలదినెలలలోనే ఆ సంఘర్షణలు సద్దుమణిగి దేశంలో కొంతవరకు శాంతి ఏర్పడింది. ఇప్పుడు మితవాదవర్గం జరిపిన ఈ తిరుగుబాటుతో ఇన్నాళ్లూ ఫూమా నిలుపురుంగా వచ్చిన శాంతి భగ్నమై లావోస్ పరిస్థితి దుర్భేద్యమైన మొదటికి వచ్చినట్లయింది.

జార్స్ మైదానం లో లావోస్‌కు చెందిన మూడు వర్గాల మధ్య చర్చలు విఫలమై నాయని, లుపాంగ్ ప్రబాంగ్‌ను తటస్థ నగరంగా చేయాలన్న పాథెట్ లావోల ప్రతిపాదనపై అంగీకారం కుదరలేదని అందువల్లనే ఇప్పుడీ మితవాదవర్గం తిరుగుబాటు సంభవించిందనిచెబుతున్నారు. తిరుగుబాటుకు వెనుక అమెరికా ఉండి ఉండవచ్చన్న అనుమానం లేకుండా పోయింది. కమ్యూనిస్టు పాశ్చాత్య అగ్రరాజ్యాలు స్వక్షం చేసిన ఈ వైఖరివల్ల, లావోస్ పరిస్థితి అనతికాలంలోనే చక్కబడగలదన్న ఆశాభావానికి అవకాశ మేర్పడింది.

మూడు వర్గాలనేవి ఉన్నంతకాలమూ లావోస్ సమస్యలు ముడిపడవు; ఈ వర్గాలు ఎన్నటికీలీనం కావు. కనుక కమ్యూనిస్టు పాథెట్ లావోలను, పాశ్చాత్య అనుకూల మితవాద వర్గాన్ని కలుపుకుని తటస్థ వర్గ ఆధిపత్యాన ఏదో ఒకరకం మిశ్రమ ప్రభుత్వమే లావోస్‌కుశరణ్యం. ఇప్పటికి నాలుగుసార్లు తటస్థ వర్గం నాయకుడు సౌవన్నఫూమాను ప్రధానమంత్రిగా అంగీకరించడం జరిగిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు కూడా ఏకోవిధంగా ఫూమా ఆధ్వర్యాన్నే ప్రభుత్వాన్ని నామకరణం చేయవలసి వస్తుంది. కాగా లావోస్ శ్రేయస్సును, అక్కడ శాంతిని కోరే రాజ్యాలు, లావోస్ తాటస్థ్యాన్ని స్వాతంత్ర్యాన్ని కాపాడతామన్న తమ హామీని పునరుద్ఘాటిస్తూ, ఫూమాను విడిచిపెట్టించి, ప్రభుత్వాన్ని ఆయన పరం చేసేలా తిరుగుబాటు వర్గంపై ఒత్తిడితెచ్చి ఒప్పించాలి.

అమెరికాలో సభ్యత: కాస్ట్రో సూచన

న్యూయార్కు, ఏప్రిల్ 19: పరస్పరం బాంబులు గుప్పించి, ఇవి పుచ్చుకోవడంపై అమెరికా-క్యూబాల మధ్య శాంతి ఆధారపడి వుంటుందని క్యూబా ప్రధాని శ్రీ ఫిడెల్ కాస్ట్రో నేడు అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపనీకి చెప్పిన గమ్మత్తు తెలిపారు. అమెరికా అధ్యక్షులు శ్రీ జాన్సన్ మైఖరి ఎలావుంటుందో తెలియదునని కేవలమాత్రం తానుహెచ్చరిస్తే చేసిన పొరపాట్లను గురించి ప్రసంగా విధానాలను మార్చుకుంటూ వచ్చినట్టు తమకు ఆధారాలు కనుపించాయన్నారు.

మద్రాసులో తెలుగు పిల్లలకు మాతృభాషలో విద్యాబోధన

సరైన సదుపాయాలు లేనందుకు ముఖ్యమంత్రి విచారం : సన్మానసభలో ప్రసంగం

మద్రాసు, ఏప్రిల్ 19:

"ప్రవాసాంధ్రులు తమ పిల్లలకు తెలుగులో చదువు చెప్పించుకోడానికి సరైన సదుపాయాలు లేవనే వినికిడి కొంచెము బాధ కలిగిస్తున్నది.' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గత సాయంత్రం ఇక్కడ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మొదటిసారి మద్రాసు విచ్చేసిన సందర్భంగా — మద్రాసులో సాంఘిక, సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించుటంతో, ఇతోధికంగా కృషిచేస్తున్న మద్రాస్ 'సోషల్ అండ్ కల్చరల్ క్లబ్' వారు తమకు అందిన సన్మానానికి, ఇచ్చిన స్వాగతానికి సమాధానమిస్తూ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇకా యిలా అన్నారు :

"మీరు ఎంతో ఆదరణ, అభిమానం, దానికంటే అప్యాయత చూపినందుకు హృదయాపూర్వక కృతజ్ఞతను తెలుపుతున్నాను.

ఎక్కడున్నా తెలుగు భాషాభివృద్ధికి, తెలుగువారు తమ పిల్లలకు తెలుగులో చదువు చెప్పించుకోడానికి ప్రభుత్వం సదుపాయాలు కల్పించాలి. అది ప్రభుత్వం బాధ్యత. కాని ప్రవాసాంధ్రులు తమ పిల్లలకు తెలుగులో చదువు చెప్పించుకునేందుకు సరైన సదుపాయాలు లేవనే వినికిడి కొంచెము బాధ కలిగిస్తున్నది. మన రాష్ట్రంలో 10 మంది అల్ప సంఖ్యాకుల పిల్లలున్నా, వారికిమాతృభాషలో విద్యాబోధనకు అవకాశం కల్పిస్తున్నాము. మన కర్తవ్యమును బాగుచక్కగా చేసుకోవాలన్నదే మా ధ్యేయం. "వాళ్ళు చేయడం లేదు. మన మెందుకు చేయాలి" అనడం మంచి పద్ధతి కాదు. మనం చేయాలి. చేసి చూపించాలి, ఆ తరువాత అడగాలి.

ఆంధ్రమహిళాసభ చాలా చక్కని కార్యక్రమాన్ని జరిపించిందనడంలో సందేహం లేదు. ఆంధ్ర మహిళాసభకు ఇదివరలో రు 1లక్ష యిచ్చాము. దేనంత సిసిరారి కాను. బొంబాయిలో ఆంధ్రుల స్కూలుకు, అలాగే కలకత్తా, ఖారక్‌పూర్‌లలోని ఆంధ్రుల పాఠశాలకు డబ్బు యిచ్చాము."

"ఇక క్లబ్‌వారు సహాయమర్దించారు. క్లబ్‌కు డబ్బు యివ్వము. హేమాహేమీలంతా ఇక్కడ ఉంటే క్లబ్ భవన నిర్మాణాది కార్యక్రమం ఒక కార్యమా?"

"రాజకీయంగా రాష్ట్రం సుస్థిరం"

"రాజకీయంగా ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాకంటే సుస్థిరంగా ఉన్నది. మన అభివృద్ధి నిరాఘాటంగా సాగిపోగలదని విశ్వాసమున్నది. మనము మద్రాసు రాష్ట్రపుకికూడా వెనుదీయము. ఆంధ్రప్రదేశ్ సక్రమ పంథాలో ఉంది. అందుకు కారణ శక్తిని ఆంధ్ర ప్రజలు యిస్తున్నారు. ఎవరెన్ని ఆందోళనలు లేపాలని చూచినా వాటికి ఆంధ్రప్రజలు ప్రోత్సాహమివ్వ లేదు.

1953లో ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన నప్పటికి రాష్ట్రము అన్ని విధాలా చిక్కుగా ఉండినది. అప్పుడు సంజీవరెడ్డిగారు చేతికందిన పనికి నడుంకట్టి, ప్రశాంతంతులు గారికి దన్నుపెట్టుకుని వారిని ముఖ్యమంత్రిగా తీసుకువచ్చారు. అప్పుడు రాష్ట్రానికి మంచి పునాది పడింది, అది రాష్ట్ర చరిత్రలో 'మలుపు' అని చెబుతున్నారు.

ఇక మనరాష్ట్రంలో భూమిశిస్తు అమ్మకం పన్ను వగైరాలు సక్రమంగానే అభివృద్ధిచెందుతున్నాయి. అయితే మనము సేకరించుకుంటున్న డబ్బుకు 10 రెట్లు చెప్పుకొని అభివృద్ధి కార్యక్రమాలు జరుపుతున్నాము. మనకు కొరత ఉన్నది విద్యుచ్ఛక్తి. భవిష్యత్ కొరతను భర్తీ చేసుకోవాలని, తరువాత అభివృద్ధిని సాధించాలని ఆశిస్తున్నాను. ప్రజల ఆందోళనచే నైతే ఏమి, చట్టరీతి క్రమబద్ధతేనైతేనేమి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కొంతవరకు స్థిరమైన విధంగా కేంద్రరంగం తాలూకు పరిస్థితులు స్థిరపడడం చూస్తున్నాము."

"మీరు ఎక్కడున్నా ఆంధ్ర అభ్యుదయానికి దోహదం చేయగలరని తెలుసు. అభిమానంతో అడగిస్తూ, తప్పులు చేస్తే దిద్దమని కోరుతున్నాను. ఆంధ్ర అభ్యుదయం నట్టు మనకు సెట్టే, తప్పులుచేస్తే చెప్పండి. అది అందరి బాధ్యత.

ఇటీవల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాసు రాజు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించినప్పుడు వారికి ఆంధ్రప్రజలు చెప్పదానికి నీటు లేనంతటి ప్రేమతో, అభిమానంతో, ఏకకంఠంతో సంస్కృత భావంతో స్వాగతం చెప్పారు."

"4 ఏండ్లక్రితం అయివుంటే...."

4 సంవత్సరాల క్రితమే నేను ముఖ్యమంత్రి కావాల్సిందని శ్రీ టి.ఎన్. శాస్త్రిగారు చెప్పారు. అప్పుడయితే ముఖ్యమంత్రి పదవి లోపున్న రాజ్‌కోట్‌కు బయలుదేరివోతారు.

రాగంచేది కాదేమో. ఈ నాలుగు నిండ్లలో అనుభవము సచ్చింది. కనువుగా మాట్లాడక పోవడము తెలిసింది.

పెద్దలు, శ్రీ ఎం.సత్యనారాయణ, శ్రీ శాస్త్రి, విద్యార్థులు జగ్గయ్య చెప్పిన మాటలు నా మనస్సుకు ఎక్కితే అప్పుడు చెడిపోతాను. కాని మీరు చూపిన సోదర భావానికి అప్యాయతకు హృదయపూర్వక నమస్కారములు.

ఇక ఆపోర సమస్య పరిష్కారం కావాలంటే, ఉత్పత్తిదారు — వాడకందారు సహకార సంఘాలు ఇయప్రదంగా కావాలి. వీటిని చేయ దేందుకు ప్రజలు మానసికంగా సిద్ధంగా ఉండాలి."

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సతీసమేతంగా 'క్లబ్' భవనం దగ్గరకు రాగానే, వారికి 'క్లబ్'వారు నాదస్వర సహితంగా పూర్ణకుంభముతో స్వాగతం పలికి, బ్రాహ్మణుల ఆశీర్వచనాలతో సభా వేదిక వద్దకు తోడ్కొని వచ్చారు. సభకు శ్రీ డి.ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు. వీరితోపాటు ముఖ్యమంత్రి దంపతులకు బిరువురు సభా వేదిక నలంకరించారు.

సభాధ్యక్షుడు శ్రీ శాస్త్రి తొలిపలుకులు పలుకుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాకతో మద్రాసు ఆంధ్రులకు నేడు పర్వదినమన్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి యింతకు ముందే ముఖ్యమంత్రి కావలసిందంటూ, వారి ప్రతిభ గుర్తించారు. అకుంఠిత దైన దీక్షతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నుంచి స్థితికి తెచ్చారన్నారు.

శ్రీ ఎం. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రవాసాంధ్రుల అభివృద్ధిని ఒక కంటకనిపెట్టి, అందుకు ఆంధ్రప్రభుత్వం సహాయ పడాలన్నారు. తమిళులు, ఆంధ్రులు మధ్య పరస్పర ప్రేమ, స్నేహం సహకారాలను పెంపొందించడానికి పారిశ్రామిక, సాహిత్యాది రంగాలలో పనిచేసిన తమిళులను ఆంధ్రలో అన్నీ చూపించి సన్మానించాలనీ, ఆంధ్రప్రదేశ్ కూడా అదే విధంగా జరిగే ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీ జగ్గయ్య మాట్లాడుతూ, రాజకీయ దళరతతో ఎవ్వరికి బాధకలుగకుండా, అందరికీ సమ్మతంగా పరిపాలనను నిర్వహించే ప్రతిభగలవారు శ్రీ బ్రహ్మానందరెడ్డి అనీ, వారు ముఖ్యమంత్రి కావడంలో రాష్ట్ర చరిత్రలో నూతన రాష్ట్ర శక మారంభ స్థానమన్నారు. లలితకళలంటే ఆసించే నిత్ర నరసత, అర్థత ముఖ్యమంత్రిలో ఉన్నవంటూ, క్లబ్ భవనానికిగాను ఆంధ్రప్రభుత్వము ఏ ధీనా సహాయం చేయగల్గితే, సహాయమిప్పించవలసిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె.ఆర్. జయంతి 'క్లబ్' పుట్టుపూర్వోత్తరాలను వివరించి, క్లబ్‌కు స్వంత భవనాన్ని బహిరంగస్థలాన్ని నిర్మించుకునేందుకు మహిళా విభాగాన్నికూడా ఏర్పాటు చేసుకునేందుకుగాను ఆంధ్రప్రదేశ్ సంగీత నాటకఅకాడమీద్వారాగాని, ప్రభుత్వపరంగా గాని సహాయం చేయవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు.

సభా ప్రారంభంలో కార్యదర్శి శ్రీ జి.రామిరెడ్డి ముఖ్యమంత్రిని, సభాధ్యక్షుని వేదిక మీదకు ఆహ్వానించారు. క్లబ్ తరపున శ్రీ కె.సి.శర్మ, ఆంధ్ర మహిళాసభ, విల్లివాకం ఆంధ్ర సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రికి స్వాగత వచనాలు సమర్పించారు. ముఖ్యమంత్రి దంపతులను పూలమాలాలంకృతులను చేశారు. వెన్నపూరి ఆంధ్ర మహాసభ, సంగంబాకం వెంకటేశ్వర విద్యాలయం, పెరంబూరు ఐ.సి.యస్. ఆంధ్ర సంఘం, అనపరం తెలుగు నటన మందిరం ప్రతినిధులు కూడా స్వాగతం పలికి ముఖ్యమంత్రికి పూలమాలలు వేశారు. శ్రీ పేరేటి శివరావ్ వందన సమర్పణ చేశారు. శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావుచే జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

క్లబ్ గేట్ దగ్గర శ్రీయుతులు నాగిరెడ్డి, చక్రపాణి, టి.మధుసూదనరావు, యార్లగడ్డి వెంకన్న చౌదరి, గుమ్మడి, రేలంగి, కాంతారావు, రామినీడు, బి.ఎస్.రెడ్డి, జగ్గయ్య, పేరేటి, శివరావు, లింగమూర్తి, శ్రీమతులు వాణిశ్రీ గీతాంజలి, గిరిజ, ప్రభృతులు ముఖ్యమంత్రి దంపతులకు స్వాగతం చెప్పి, వారికి పూలవర్షం కురిపించారు.

శ్రీనగర్‌లో బంచ్ చర్చలు

శ్రీనగర్, ఏప్రిల్ 19 : సమితి రాజకీయ వ్యవహారాల సహాయ కార్యదర్శి డా॥ రాల్ఫ్ బంచ్ నేడు ఇక్కడ సమితి పరిశీలకులతో 30 నిమిషాలకుపైగా మంతనాలు జరిపారు.

శ్రీనగర్‌లో రెండు గంటలపాటు గడిపి ఆయన పూంచ్‌కి బయలుదేరి వెళ్లారు. అక్కడ నుంచి ఆయన పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతం



ఏప్రిల్ 18-వతేదీనుండి ఏప్రిల్ 25-వతేదీవరకు బొంబాయిలో నౌకాసప్తాహం జరుపబడుతున్నది. స్వాతంత్ర్యానంతరం భారతనౌకాదళం ఇతోధికమైనఅభివృద్ధినిసాధించింది. విభజనసమయంలో భారత్‌కులభించినవాటా కొద్దికార్వెట్టులు, స్లీప్స్, చిన్నరకంనౌకలు. ఇప్పుడు భారతనౌకాదళం అనేకరకాలనౌకలను సంపాదించుకుని నౌకారక్షణకు గట్టిపునాదిని వేసుకున్నది. దేశంలో శిక్షణసౌకర్యాలను కల్గించే విషయంలోకూడా స్వయంసమృద్ధిని సాధించింది. తీరపునరిహద్దులు, జలమార్గాలను సదా అప్రమత్తతతో కావలికాస్తూ భారత నౌకాదళానికిచెందిన నౌకలుసముద్రంలోసంచరిస్తున్నాయి.

నౌకలు, వాటి కథా

నౌకలకు పేరుపెట్టడం తేలిక పని అని చాలామంది అనుకోవడంసహజం. మన నౌకాదళంలోనేగాక, ప్రపంచదేశాల నౌకదళాలలో సైతం నౌకలకు పేరు పెట్టేముందు ఎంతో పరిశోధన, అనేక విషయాలు పరిశీలన జరుగుతుందని తెలుసుకుంటే, ఆశ్చర్యం కలుగక మానదు.

నౌకలూ, నౌకనిర్మాణ పనిచేసే సిబ్బందికి మధ్య సన్నిహిత సంబంధముండటమే యందుకు కారణం నౌకనిర్మాణ పనిచేసే సిబ్బందికి ఆ నౌకే సర్వస్వం. ఆ నౌక వారికి గర్వ కారణం.

ఈనెల 18 నుంచి 25 వరకూ నౌకాబల సప్తాహం జరుగుతోంది. స్వాతంత్ర్యానంతరం భారత నౌకాబలం ఏ విధంగా అభివృద్ధిచెందినదీ ఈ వ్యాసం ద్వారా తెలుసుకోవచ్చు.

ఆ నౌక పేరు వారికి సర్వదా ఉత్తేజాన్నిస్తూ ఉంటుంది.

ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఒక నౌక కాలధర్మం చెందితే, దాని స్థానంలో కొత్త నౌకను ప్రవేశపెట్ట వలసివచ్చినప్పుడు, కొత్త నౌకకు ఆ పాత నౌక పేరు పెడుతూఉండటం సంప్రదాయం. మనం మన బిడ్డలకు తాత, ముత్తాతల పేర్లు పెడుతున్నట్లుగానే, ఈవిధంగా పాతనౌక పేరు ప్రతిష్ఠలను యీ కొత్త నౌక సంతరించుకుంటూ ఉంటుంది. ఆ నౌక ఏర్పాటి చరిత్ర నౌకా సిబ్బందికి గర్వకారణం.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాతనే భారత నౌకాదళం ఆధునిక పద్ధతులలో రూపొందించబడింది; శీఘ్రదిద్దబడింది. నౌకాదళం దినదినాభివృద్ధి చెందతూ వచ్చింది. ఎన్నో కొత్తనౌకలు వచ్చాయి. సుసంపన్నమైన మనదేశ వారసత్వాన్ని దృష్టిలో ఉంచుకుంటూ వాటికి నామకరణ చేయవలసి ఉంది. ఒకే తరగతికి చెందిన నౌకలకు ఒకే అక్షరంతో ప్రారంభమయ్యే పేర్లుగానీ, లేదా ఒకే పద్ధతి పేర్లనుగానీ పెట్టవలసి ఉంది. స్వాతంత్ర్య సిద్ధి అనంతరము, మన నౌకాదళ నౌకలకు తగిన పేర్లు పెట్టేందుకు, చిన్నోలూ, ఆచార్యులు నిర్దేశించేందుకు ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించారు. యుద్ధ నౌకల పేర్లనూ, చిన్నోలూ, ఆచార్యులనూ రాష్ట్ర పతి ఆమోదించవలసి ఉంది.

వారు నిర్దేశిక సంఘంతో సమావేశం కాగా మంత్రిత్వ శాఖల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. పరిశీలన జరిపిన తరువాత, ఆచార్యుల పేర్లూ, చిన్నోలకు సంబంధించిన ప్రతిపాదనలు ఆ సంఘానికి సమర్పిస్తారు.

భారత నౌకాదళ తొలియుద్ధ నౌకకు భారత రాజధాని పేరిట ఢిల్లీ అని పేరుపెట్టారు. తరువాతి యుద్ధ నౌకకు మైసూరు అని పేరుపెట్టారు. అంతే యుద్ధ నౌకలకు వివిధ రాష్ట్ర రాజధానుల పేర్లుపెట్టాలని నిర్ణయించారన్నమాట.

మన నౌకాదళ విధ్వంసక నౌకల పేర్లు 'ర'లనే అనే అక్షరంతో ప్రారంభమవుతాయి. వాటి పేర్లివి. రాజపుట్, రంజిత్, రణ, ఆజాగ్, హంట్ తరగతి విధ్వంసక నౌకలకు ఇంగ్లీషులో 'జి' లనే అక్షరంతో ప్రారంభమయ్యే పేర్లు పెట్టారు. నాటి పేర్లివి : గోదావరి, గోమతి, గంగ. విమాన విధ్వంసక ఫ్రిగేట్ నౌకలకు దేశంలోని నదుల పేర్లు పెట్టారు. బ్రహ్మపుత్రా, గట్వా, వియాస్ అని పేర్లు. వెనకటి విమాన విధ్వంసక ఫ్రిగేట్ నౌకలకు కృష్ణా, కావేరి అని పేర్లు పెట్టారు.

జలాంతర్గాములు విధ్వంసక నౌకలకు ఆయుధాల పేర్లు పెట్టారు. వాటి పేర్లివి : ఖుక్రీ, కృపాణ్, కుదార్, త్రిశూల్, తల్‌వార్.

మిండు గనులను నిరోధించే నౌకలకు పేర్లు పెట్టారు. వీటిలో రెండు రకాలున్నాయి. మొదటిరకం నౌకలకు కాకినాడ, కార్వార్, కడలూర్, కన్ననూర్ అనీ, మరోరకం నౌకలకు బాసిస్, భీమునిపట్నం అనీ పేర్లు పెట్టారు. సర్వే నౌకకు ఐ.ఎన్.ఎస్ ఇన్వెస్టిగేటర్ అని పేరుపెట్టారు.

నౌకాదళానికి చెందిన విమానవాహక నౌకకు ఐ.ఎన్.ఎస్ విక్రాంత్ అని పేరు. జలాంతర్గాములకు చేపల పేర్లు పెడుతూ ఉండటం అనవాయితీ. ఇంకా మన నౌకాదళం జలాంతర్గాములను అరికిలచేయవలసి ఉంది. వాటికి ఎలాంటి పేర్లు నిర్ణయించబడతాయో వేచి చూడవలసి ఉంది.

తీరస్థావరాలు

నౌకాదళ తీర స్థావరాలను కూడా నౌకల పరివే పరిగణిస్తారు. అయితే వాటికి పేర్లు పెట్టేతీరు నౌకలకు పేరు పెట్టే తీరుకు కించిత్ భిన్నం. నౌకాయానాభివృద్ధికి మన దైన రోహిణం కూర్చిన ప్రముఖ వ్యక్తుల పేర్లు వాటికి పెడుతున్నారు. కొచ్చి అనీ, ఆంగ్రే అనీ, కేరళలో చరిత్ర ప్రసిద్ధిగన్న నావిక కుటుంబం పేరిట కుంజలీ అని తీరస్థావరాలకు పేర్లు పెట్టారు.

అయితే, యీ సూత్రానికి కూడా కొన్ని మినహాయింపులున్నాయి. న్యూఢిల్లీలోని నౌకాదళ స్థావరానికి, ఇండియా, అనీ కొచ్చిన్‌లోని నౌకాదళ తీర స్థావరానికి ఆ ప్రాంతంలోని ఒక ద్వీపం పేరిట 'వెండురి' అని నామకరణం చేశారు. జామ్‌నగర్‌లోని నౌకాదళ ఎలక్ట్రికల్ విద్యాసంస్థకు ఐ.ఎన్.ఎస్ వల్సూరా అనీ, విశాఖపట్టణంలోని బాల నావిక శిక్షణ సంస్థకు వర్కారులనీ పేరుపెట్టారు. గోవాలో ఏర్పాటుచేసిన నౌకాదళం కొత్త స్థావరానికి గోవా ప్రాచీనమైన నగోవుంటక్, అండమాన్ దీవులలో నివసించే ముఖ్యమైన తెగపేరిట పోర్ట్‌బ్లయర్‌లోని నౌకా స్థావరానికి ఐ.ఎన్.ఎస్ జరావా అనీ పేరుపెట్టారు.

పేర్లను నిర్ణయించడంలో ఎంత శ్రద్ధ వహిస్తారో, వాటికి చిహ్నాలనూ, ఆశయాలనూ నిర్దేశించినప్పుడు కూడా అంతే శ్రద్ధ వహిస్తారు. ఆ ఆశయ వాక్యాలు సంస్కృత భాషలోనే ఉంటాయి.

విక్రాంత్ నౌక చిహ్నం విల్లు, అమ్ములాము. మైనూరు రాష్ట్ర చిహ్నమైన రెండు తలల రాబందు ఐ.ఎన్.ఎస్ మైసూరు నౌక చిహ్నం, ఐ.ఎన్.ఎస్. ఢిల్లీ చిహ్నం ఏనుగు.

భారత నౌకాదళం పతాకంపై అశోక స్తంభపై గల సింహాలు, లంగరు గుర్తూ ఉంటాయి.

పేరులో ఏముంది చెప్పండి? అనవచ్చు, కొందరు బుద్ధిమంతులు. పేరులోకూడా ఉంది ఘనత. నాకలోనే ఉంటూ, నౌకమీదే జీవితం బాగాన్ని గడపలేనివాడెవ్వడైనా నౌకమీద ఉండే అదృష్టం మనకు కలిగింది కదా అని గర్వం, అవిశ్వసనీయమైన ఆనందానుభూతి, ఉత్తేజమూ అభిస్తాయి. అందుకే పేరులోనే సర్వమూ ఉంది అంటారు వానికులు.

లేఖలు

గుడివాడ-భీమవరం రైళ్లు

అయ్యా,

గుడివాడ—భీమవరం రైనును బ్రాడ్‌గేజి చేసే సమయాన 2½ సం. లు కావచ్చినది. అప్పటినుండి రైళ్ళ పెట్టెలో మార్పు లేకపోవుట చాలా శోచనీయముగా నున్నది. గుడివాడ—భీమవరం రైను బ్రాడ్‌గేజి అయిన తరువాత ప్రయాణికులంతా సుఖపడగలమని అనుకొన్నారు. కాని, అది నిరాశ అయినది. రైళ్ళ రాకపోకల టైములు ఏప్రిల్ మరియు అక్టోబరులో మారుతుంటాయి. ఈ సంవత్సరము ఏప్రిల్‌లో తప్ప కుండా రైళ్ళ టైములు మారగలవని ప్రయాణికులంతా విశ్వసించారు. కాని అది జరుగలేదు. గుడివాడ—భీమవరం రైనులో వ్యాపారమునకు కైకలూరు, ఆకివీడు మరియు ఉండిమంచి సెంటర్లు. అయా సెంటరులను నుండి ప్రయాణీకులు, తమ వ్యాపార నిమిత్తము గుడివాడ—భీమవరం తరచు వెళ్ళుచుందురు. కాని, రైళ్ళ టైములు మారకపోవుటవలన రైళ్ళు లభ్యంగా నడుపుట మూలాన, అటూ ప్రయాణీకులు తాత్కాలికముగా నష్టపడుచున్నారు. గుడివాడ—భీమవరం నడుమ 4 ప్యాసింజర్లు నడుస్తున్నవి. కాని, వాటిటైములు టైములు ప్రయాణీకులకు కనీసం చూడాలని కూడా కలుగలేదు. ఆకివీడు, గుండేరు నుండి వ్యాపారస్థులు అనేక నుండి ప్రయాణీకులు భీమవరం వెళ్ళుచున్నారు. ప్యాసింజరు నెం. 1194 ఉదయం గుడివాడ నుండి 6—5 ని. లకు బైలుదేరును. ఆ ప్యాసింజరు ఆకివీడు 7—55 ని. లకు వచ్చును. ఈ ప్యాసింజరునే వ్యాపారస్థులు ప్రయాణీకులంతా భీమవరం వెళ్ళవలసి యున్నది. మరల ప్యాసింజరు నెం. 1196 మధ్యాహ్నము గుడివాడ నుండి 13—15 ని. లకు బైలుదేరును. ఆ ప్యాసింజరు ఆకివీడు 15—6 ని. లకు వచ్చును. ఇది ఈ రెండు ప్యాసింజరుల మధ్య నున్న వ్యత్యాసము. పోని 1196 ప్యాసింజరుకు వ్యాపారస్థులు ప్రయాణికులు భీమవరం వెళ్లితే భీమవరంలో నున్న బ్యాంకులు మొదలగునవి మూసియుండును. పనులు అవవు. 1194 ప్యాసింజరు బాగా ఉదయం వచ్చుటమూలాన ప్రయాణికులు కాలకృత్యములు తీర్చుకొని స్టేషనుకు వెళ్ళుటకన్నా పోతున్నది. భీమవరం నుండి ఆఖరు ప్యాసింజరు నంబరు 1199, 20—15 ని. లకు బైలుదేరి ఆకివీడు 20—58 ని. లకు రావలసి యున్నది. కాని, ఆ ప్యాసింజరు రాత్రి 22—30 ని. లకు ఆకివీడు వచ్చుచున్నది. దీని మూలంగా ఆకివీడు నుండి దూర గ్రామాలకు వెళ్ళు ప్రయాణికులు చాలా కష్టములు పాలగుచున్నారు.

కావున రైల్వేవారు, విజయవాడ దిని జనులారు ప్రయాణికుల కష్టములు వెరింగి, ప్యాసింజరు నెం. లు 1194 మరియు 1196 నిధ్య ఒక అదనపు ప్యాసింజరును ప్రవేశపెట్టగలరని యు, 1199 ప్యాసింజరుకంటే సాయి వేళకు వచ్చులాగాను, విజయవాడ — నర్సాపురం రాత్రి ప్యాసింజరు సగలు నడవనట్లుగా ఏర్పాటు చేయుగలరని ఆశింపచున్నాను.

(ఆకివీడు) వెనా. రామకృష్ణారెడ్డి

* * *

చీరాల టెలిఫోను ఎక్స్ఛేంజి

అయ్యా,

చీరాల పట్టణము వ్యాపారంలో చాలా ముఖ్యమైన కేంద్రము. 2 వ గ్రేడు మునిసిపాలిటీ. సుమారు 50,000 జనాభా కలిగి యున్నది. ఇప్పుడు 1953 సంవత్సరములో టెలిఫోను ఎక్స్ఛేంజి 25 ఫోనులతో స్థాపించబడినది. దరిమిలా 150 ఫోనుల వరకు విస్తరించబడినది. కాని, 2 సంవత్సరములు నుండి, ఇప్పుడు ఇన్‌స్పెక్టరు డిస్యోగము భారీగా యున్నది. అబ్బమాలుసిలేని పరిస్థితి నెలకొనినది. మరల ఎవరిని ఇన్‌స్పెక్టరుగా నియమించలేదు. కారణం తెలియదు. గత రెండు సంవత్సరముల నుండి ఫోనుల కొరకు దరఖాస్తులుపెట్టి, కొన్నిటికి డబ్బు వెళ్లించి యున్నను, సంపూర్ణమైన మంద గమనముతో వ్యవహరించబడుచున్నది. ఉన్న ఫోనుల సిస్టములను పటిష్టము చేయక, చెక్కుకు వచ్చేందుకు ఎన్నో ఎక్స్ఛేంజి ఆఫీసులు తెరచుట తప్ప, సమర్థముగా పని చేయుటలేదు.

చీరాల పట్టణమును ఆంధ్రప్రదేశ్ పన్నుల మాస్టరు జనవరి గారు 27—9—1963న వచ్చిన సందర్భంలో వ్యాపార సంస్థలు, వ్యక్తులు, విజ్ఞప్తులు యిచ్చి సౌకర్యములు కలుగచేయవలెనని కోరిరి. అందుకుగాను కోరిన అదనపు సౌకర్యములు కలిగించగపోగా, చీరాల నుంచి నెల్లూరుకు డైరెక్టు ట్రంకు లైనును నిలిపి, ఒంగోలు కనెక్షను యిచ్చినారు. అందువల్ల దక్షిణ భారతదేశములోని కేంద్రములకు ఫోను చేయవలయునన్న 2 లేక 3 "లింకులలో" గాని సాధ్యం కావటములేదు. ఇంతలో ఏ రోజైనను "లైను అర్డరులో లేదు' అని ఆపరేటర్లు జవాబు చెప్పుదురు. ఆపరేటర్లు మాత్రం ఏమి చేయగలరు. అటు అధికారులచేత, పెరిపోను చందాదారులచేత మన్నన పొందలేని పరిస్థితులను ఎదుర్కొనుట సహజము. విజయవాడ, తెనాలి పట్టణములకు డైరెక్టు లైనులు యున్నవని సంతోషమే కాని, ఎప్పుడు (హెచ్చు కా

గుంటూరుజిల్లాలో గ్రంథాలయ సేవ ఆదర్శప్రాయంకావాలి

జిల్లా పౌరగ్రంథాలయ సదస్సు ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి అభిభాషణ

తెనాలి, ఏప్రిల్ 18: యావదాంధ్ర దేశానికి ఆదర్శప్రాయంగా గుంటూరు జిల్లాలో గ్రంథాలయ సేవ జరగాలి. లోకల్ లైబ్రరీ అథారిటీకి సెస్సు గ్రాంటుల రూపేణా సమకూరిన నిధి నద్వినియోగపై, జిల్లా అంతటా గ్రంథాలయసేవ జరుగుతుందనే నా నమ్మకం. గుంటూరు జిల్లాలో గ్రంథాలయసేవ విశాలాంధ్రావనికే తల మానికంగా ఉన్నదనటంలో ఆశ్చర్యం లేదు" అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గుంటూరు జిల్లా పౌర గ్రంథాలయముల సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు

అక్కడ 'శారదా కళా పీఠం' ఆవరణలో జరిగిన ఈ సదస్సుకు మున్సిపల్ పరిపాలన మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగములో ఇంకా ఇలా అన్నారు:

"గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ తరపున జరుగుతున్న ఈ పౌర గ్రంథాలయాల సదస్సులో మీ అందరితో బాటు పాల్గొనే అదృష్టం కలిగినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. మహత్తర అవకాశంగా దీనిని నేను భావిస్తున్నాను.

మానవ పురోగమనానికి ఉపయోగపడే ప్రజా సంస్థలలో గ్రంథాలయం ప్రధానమైనదని నా అభిప్రాయం. నవ నవోన్మేషమైన భావనా సంపత్తితో ప్రజలలో నవ చైతన్యాన్ని, మానవోత్తేజాన్ని పెంపొందించు సంస్థలలో గ్రంథాలయాలకు తెలుగు దేశంలో అపూర్వ మయిన స్థానం గలదని నా నమ్మకం.

గ్రంథాలయ ఉద్యమ, విద్యా విషయాలలో ఆనాటి మంచి గుంటూరుజిల్లా అగ్రస్థానంలోనే ఉంటూ వచ్చింది. బౌద్ధుల అధీనంలో ఆంధ్రదేశంలో వెలసిన విశ్వ విద్యాలయాలు భారతావనిలోని విద్యా సంస్థలలో ప్రశస్తమైనవి. ముఖ్యంగా అమరావతి, నాగార్జున విశ్వ విద్యాలయాలకు భారతదేశం నుండేగాక, చీనా, బర్మా, సింహళం మొదలయిన పలుదేశాల నుండి వివిధ శాస్త్రాల అధ్యయనం నిమిత్తం వచ్చేవారు. ఇంతటి ఖ్యాతి ఘనత గుంటూరు మండలము కు గలదని చెప్పడంలో ఆశ్చర్యంలేదు.

ముఖ్యంగా శ్రీ పర్వతము వద్దగల నాగార్జునా చార్యులవద్ద అపూర్వ గ్రంథ సంచయం గలదనుటకు అనేక చారిత్రక ఆధారాలున్నవి. మహా విహారమను వారి భవనములో గ్రంథాలయ ముండేది. అందు ద్ధ భౌద్ధమతమే గాక భూగోళ, లోహ విజ్ఞాన, రసాయన, ఆరోగ్య, రత్న, వృక్ష శాస్త్రముల యందు అనేక మయిన, అపూర్వ మయిన ప్రామాణిక గ్రంథాలు కలవట. బౌద్ధుల అనంతరం గూడ ఆంధ్రదేశంలోనూ, ప్రత్యేకంగా గుంటూరు జిల్లాలో గ్రంథాలయాలు లేకపోలేదు. కాని అవి అంత ప్రచారంలోకి రాలేదు. అంతటితో ఒక దశ ముగిసినది."

19వ శతాబ్దారంభం నుండి గ్రంథాలయోద్యమంలో వచ్చిన పరిణామ దశలను వివరించి, ముఖ్య మంత్రి ఇంకా ఇలా అన్నారు:

"గ్రామాలలో పట్టణాలలో వెలసిన గ్రంథాలయాలు ప్రజా సహకారంతోనే పని చేసినవి. ఆ నాటి ప్రభుత్వం గూడ వీటికి 1920 సంవత్సరం నుండి ఏటేటా కొంత గ్రాంటు ఇచ్చే పద్ధతి కల్పించింది. గ్రంథాలయ ఉద్యమం మరి కొంత ముందుకు పోవటానికి అవకాశం కల్పించింది. గ్రంథాలయాలు గూడ ఈ గ్రాంటులను సక్రమంగా ఉపయోగించుకొని దేశాభివృద్ధికి తోడ్పడినవి.

భారత దేశానికి స్వాతంత్ర్యం రావటంతో తోటే గ్రంథాలయ ఉద్యమంలో నూతన శకం ఆరంభ మయింది. నాటివరకు పంచాయితీల, సహకార సంఘాల, ప్రయివేటు సంస్థల ఇలాటి ఇతర సంస్థల యాజమాన్యంలో నడిచే పౌర గ్రంథాలయాల కృషిని సమన్వయం చేస్తూ, వాటిని ఏకధాటిగా నడిపించే నిమిత్తం నాటి అఖిల మద్రాసు ప్రభుత్వం 1948 సంవత్సరంలో పౌర గ్రంథాలయాల శాసనాన్ని రూపొందించింది. ఈ శాసనం ఫలితంగా గ్రంథాలయ వ్యవస్థను నిర్వహించుటకు ఆంధ్ర దేశంలో ప్రతి జిల్లాలోనూ లోకల్ లైబ్రరీ అథారిటీలు ఏర్పడినాయి. గ్రంథాలయ సేవ స్థిరంగాను విస్తృతంగాను జరగటానికి పునాదులు వేయబడినాయి. లోకల్ లైబ్రరీ అథారిటీలు తాము ప్రత్యేకంగా గ్రంథాలయాలు లభనిచి నిర్వహణలో నిర్వహిస్తూ వివిధ యాజమాన్యాల క్రింద పని చేసే ఇతర పౌర గ్రంథాలయాలకు గ్రాంటులిస్తూ ప్రతి జిల్లాలోనూ గ్రంథాలయ సేవ ఇతోధికంగ జరగటానికి తోడ్పడినవి.

ఆంధ్రప్రదేశ్ అవతరించాక 1960 సంవత్సరంలో ఆంధ్ర తెలంగాణ శాసనములను ఏకీకరణ చేసి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాల శాసనాన్ని రూపొందించుకొన్నాము. ఈ శాసనం యొక్క అమలుతీరు లోనే నేడు ఆంధ్రప్రదేశ్ అంతటా పౌర గ్రంథాలయ వ్యవస్థ పని చేస్తున్నది. లోకల్ లైబ్రరీ అథారిటీలకు ఆర్థిక సంబంధం నయిన ఇబ్బందులు అంతగా లేవనుకుంటాను. ప్రజల నుండి సెస్సు రూపంలో వచ్చే సొమ్ముకు సమాన మయిన మొత్తమును ప్రభుత్వము లోకల్ లైబ్రరీ అథారిటీలకు గ్రాంటు ఇస్తున్నది. సర్వసంపన్న మయిన గుంటూరుజిల్లాలో సెస్సు, గ్రాంటు కలసిన గ్రంథాలయనిధి లక్షలలో ఉండటంలో ఆశ్చర్యంలేదు. ఈ సొమ్మును అథారిటీ సభ్యులు తమ నిర్ణయానుసారము జిల్లాలో గ్రంథాలయ సేవకు ఖర్చు పెట్టుకొనే అవకాశం చట్టములో ఉన్నది. నాకు తెలిసినంత వరకు ఈ సొమ్ము సద్వినియోగమవుతూ జిల్లా అంతటా గ్రంథాలయ సేవ జరుగుతుందనే నా నమ్మకం. ముఖ్యంగా గుంటూరు జిల్లాలో గ్రంథాలయ సేవ విశాలాంధ్రావనికే తల మానికంగా ఉన్నదనటంలో ఆశ్చర్యంలేదు.

నేడు మన మందరం ఇచట చేరి సదస్సు జరుపుకుంటున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. గ్రంథాలయ ఉద్యమ వ్యాప్తికి ఈ విధమైన సదస్సులు ఎంతో ఉపకరించ కలవు. గతంలో జరుగుతున్న సేవను సింహావలోకనం చేసుకొని నేడు ఎదురవుతున్న సమస్యలను చర్చించుకొని భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించుకొనుటకు ఈ సదస్సులు చక్కని మార్గం. ఈ సదస్సుకు హాజరయిన గ్రంథాలయ కార్యకర్తలు ఉత్సాహంతో తమ సమస్యలు చర్చించుకోవాలి.

ఈ పౌర గ్రంథాలయ సదస్సును విజయవంతం జేసి యావదాంధ్ర దేశానికి ఆదర్శప్రాయంగా గుంటూరు జిల్లాలో గ్రంథాలయ సేవ జరగాలని అట్టి సేవకు ఇచట అన్ని తరహాలు, వారులు గలవని నాకు గట్టి నమ్మకం. ఉత్సాహంతులైన అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు గారి నాయకత్వంలో ఈ జిల్లాలో గ్రంథాలయ ఉద్యమం మరింత ముందుకు పోయి ప్రజలలో విజ్ఞాన వికాసాలను మరింత పెంపొందిస్తుందని ఆశిస్తాను."

శ్రీ ఆలపాటి ప్రసంగం

మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షోపన్యాస మిస్తూ, ఈ సదస్సులో జరుగు చర్చలు, ఉపన్యాసములు గ్రంథాలయోద్యమానికి ఉద్దీపకములుగా, విజ్ఞాన మార్గానికి సోపానములుగా, భవిష్యత్ అభ్యుదయతికి దిక్సూచిగా పరిణమించ గలవని ఆశిస్తున్నామన్నారు.

ఆయన తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "గ్రంథాలయోద్యమ పితామహులు వైజ్ఞానిక జిజ్ఞాస పథగామియైన కార్యకర్తలు, పెక్కండ్రు స్వచ్ఛంద సేవకులు సమావేశమైన ఈ వాగ్దేవీ వైదభో పేతమైన మహాసభకు అధ్యక్ష పీఠ మలంకరించుటకు నన్నాహ్వానించిన కార్యకర్తలకు ముందుగా నా హృదయ పూర్వక ధన్యవాదము లందజేయుచున్నాను. ఆగ్రశ్రేణి దేశభక్తులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు పండ రెడ్డిగారు ఈ మహాసభా ప్రారంభోత్సవమును గావించుట బంగారుకు తావి యబ్బినట్లయినది. గ్రంథాలయోద్యమమునకు సమర్థ వంతమగు సమన్వయము అయిన మార్గ మేర్పడినది.

నేడీ సదస్సును జరుపుదామనుచున్న మన మండల గ్రంథాలయోద్యమము నిజముగా ధన్యమైనది. పెక్కు జాతీయోద్యమములకు పుట్టినిల్లయి "త్రిపురనేని" వంటి కవి రాజులకు, మాధవపెద్ది వంటి నట శేఖరులకు, నటరావతంసులకు ఆవాసమై "అవట పుట్టిన చిగురు కొమ్మైన చేవ" అన్నట్లు ఆంధ్రావనికి తలమానికమైన వెనాలిలో ఈ సదస్సు జరుగుట ఎంతయో సమయోచితము, సమంజసమునై ఉన్నది.

ప్రగతిశీలమైన సృష్టిలో దేశకాల పరిస్థితులు మారుతుంటాయి. పరిస్థితులకు అనుగుణంగా మన నిర్ణయాల్లో మన విశ్వాసాల్లో గణనీయమైన మార్పులు రావడం సహజమేకాదు, సమంజసం కూడా. నిజానికి గ్రంథస్థంగా మాత్రమే కాదు పాత పద్ధతులు పోయి కొత్త పద్ధతులు గ్రంథాలయాలు సర్వంగా పద్ధతులు గ్రంథాలయాలు, ఆలోచన గాని ప్రజలలో, పాలకులలో కలుగుట. కాలం మారి జనులలో సమాజం కదులుగా బాగా పాడుపడిపోతే స్వాతంత్ర్యోద్యమ సంగ్రామాలు ఒక్కుమ్మడిగా ప్రజలలోకి వచ్చినవి. జాతీయోద్యమ మహా సాగరంలో సంగీ కెగసిన ఉత్తుంగ తరంగమే గ్రంథాలయోద్యమము. నిర్దారణకై దర్శిదారణకై అజ్ఞానాంధకారంలో దారి తెన్ను తెలియక గొట్టు మిట్టాడుచున్న జాతిని జాగృతి పెట్టాలన్న ప్రయత్నమేగా గ్రంథాలయాల ఆవిర్భావం. ఇదే మన దేశపు ప్రాచీన సంస్కృతి. ఇదే మన సంస్కృతి. ఇదే మన సంస్కృతి. ఇదే మ

ప్రతిబ్లాకులో మరొక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రారంభించడానికి ప్రభుత్వ యోచన: నుదురుపాడులో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" విలేకరి)

నరసరావుపేట, ఏప్రిల్ 18: తగినంతమంది డాక్టర్లను ఏనుకకాగల్గితే ప్రతి బ్లాకులోను మరొక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రభుత్వం ప్రారంభించదలచిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గత బుధవారం నూదూరుపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికిశంకుస్థాపనచేస్తూచెప్పారు.

నూదురుపాడు గ్రామంలో ముఖ్యమంత్రి ప్రభృతి నాయకులను ఘనంగా పూరేగించారు. ప్రజలు సుఖజీవితం గడిపేందుకు అన్నిసౌకర్యాలు కల్పించాలని, లేకపోతే స్వరాజ్యము సాధించామన్న సంతృప్తి వుండదనీ అన్నారు. అదనపుశిస్తు, సత్యాగ్రహాన్ని బలపరచడాన్ని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ, గుంటూరుజిల్లా ప్రజలు తెల్లించే శిస్తు మొత్తము రు 2.5 కోట్లు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికిగాను తీసుకున్న ఋణంపై అయ్యే వడ్డీ (రు 3 కోట్లు) తెల్లించేందుకు కూడా చాలదని ముఖ్యమంత్రి చెప్పారు.

హరిజన కాలనీకి, మున్సిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య శంకుస్థాపనచేశారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. వెంగళరెడ్డి మాట్లాడుతూ, భూమిశిస్తు హెచ్చింపును సమర్థించారు. సమితి తులకు, పంచాయతీ బోర్డులకు కాంగ్రెసు వారిని ఎన్నుకోవాలనిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మాట్లాడుతూ, స్వాతంత్ర్యవచ్చాక ప్రజల జీవిత ప్రమాణం 27 నుండి 47 ఏండ్లకు పెరిగిందన్నారు. ఆభివృద్ధిచెందిన దేశాలతో సమానంగా మనదేశంలో ప్రజల జీవిత ప్రమాణాన్ని యింకా పెంచాలన్నారు.

పరిపాలనలో ఆలస్యాలు

నరసరావుపేటలో జరిగిన బహిరంగ సభలో శ్రీ పి. తిమ్మారెడ్డి మాట్లాడుతూ, పరిపాలనలో అసౌకర్యమైన ఆలస్యాలు జరుగుతున్నాయని విమర్శించారు. రివెన్యూబోర్డులో రైతులకేసు 23 సార్లు వాయిదా పడినదనీ, 24 వ సారి సంబంధమైన ఇబ్బందుల కారణంగా రాలేకపోగా వారి పిటిషన్‌ను రివెన్యూబోర్డు కొట్టివేసింది. 23 సార్లు హైదరాబాదుకు వెళ్లివచ్చేందుకు రైతులు చేసిన ఖర్చులాంటి వృథా అయిందని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. స్వాతంత్ర్యానంతరం మధ్యతరగతి ప్రజల శ్రేయము 10 కుండి 30 కి పెరిగిందన్నారు మంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య మాట్లాడుతూ అదనపు భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహాన్ని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘం కార్యదర్శి శ్రీ ఎస్. సిద్ధారెడ్డి మాట్లాడుతూ, దారిద్ర్య నిర్మూలనకు, అచిరకాలంలోనే గ్రామ రాజ్యస్థాపనకు కాంగ్రెసు తీవ్రంగా కృషిచేస్తున్నదన్నారు.

మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మాట్లాడుతూ, ఎక్స్‌ప్రెస్ బస్సులన్నిటినీ, దూరపు చోట్లకు వెళ్లే బస్సులన్నిటినీ డీలక్సు బస్సులుగా మార్చేందుకు ఆర్. టి. సి. తలచిందనీ, అయితే అందుకు అవసరమైన నడాటిని ఉత్పత్తి చేయడంలో ఆలస్యమైందనీ చెప్పారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలంగాణా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారన్నారు.

తాలూకా, పట్టణ కాంగ్రెసు సంఘాలు, పురపాలక సంఘ ఉద్యోగులు, మున్సిపల్ హైస్కూళ్లు వారితోసహా 50 కి పైగా సంస్థలవారు ముఖ్యమంత్రి ప్రభృతులకు స్వాగతపత్రాలు సమర్పించారు. పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ టి. రామారావయ్య మంత్రులకు స్వాగతం చెప్పారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. వెంగళరెడ్డి వందన సమర్పణ చేశారు.

శ్రీయుతులు సిహెచ్. రామయ్య పౌరధరి, సిహెచ్. పిడుపయ్య (అసెంబ్లీ సభ్యులు) ఆర్. నారాయణరెడ్డి (గి. సి. సి. అధ్యక్షుడు), ఎ. గంగాధరరెడ్డి (డి. సి. సి. కార్యదర్శి), వి. శ్రీనివాసరావు (కలెక్టరు), పి. ఎస్. రాధాకృష్ణన్ (పోలీసు సూపరింటెండెంటు) గార్లు ముఖ్యమంత్రితోబాటు వున్నారు.

ముఖ్యమంత్రి, ఆయన బృందము వారి పర్యటనలో నిన్న నేమలపాడు నుండి ప్రారంభమైనది. నేమలపాడులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, దేనికైనా ప్రభుత్వమెక్కడో సాధింపలేకపోతే, అదా సాధించేందుకు ప్రజలపాత్రమన్నదని అన్నారు. రాష్ట్రంలో మంచిపేరు సంపాదించుకోవాలనిందిగా జిల్లా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా జరిగినసభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

స్వతంత్రపార్టీకి ముద్దకు అవివేకం

ముఖ్యమంత్రి హెచ్చరిక: ప్రతిపక్షాలపై విమర్శ

("ఆంధ్రపత్రిక" విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 18: ఇప్పుడున్న స్వతంత్రపార్టీకి అవకాశం అవివేకమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రజలను హెచ్చరించారు.

బంగోలుకు 16 మైళ్లలోని కొరిశపాడు గ్రామంలో పంచాయతీ సమితి కార్యాలయానికి నిన్న ప్రారంభోత్సవం జరిపిన సందర్భంగా ప్రతిపక్షాలను తీవ్రంగా విమర్శిస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు. "స్వతంత్రపార్టీని బలపరచడం అత్యంతవేగంగా ప్రవహించే నదిలో మునిగిపోవడం వంటిదే అవుతుంది. స్వతంత్రపార్టీ రాజులపార్టీ కాదు. అది మహారాణుల పార్టీ. దురదృష్టవశాత్తు రాజాజీ లాంటి స్వాతంత్ర్యసమరయోధుడు, శ్రీరంగనాయకమ్మ ఆ పార్టీలో వున్నారు.

స్వతంత్రపార్టీ, జనసంఘంలాంటి ప్రతిపక్షాల ఉద్దేశ్యాలు, లక్ష్యాలు విభిన్నమైనవి. అందుచేత ప్రతిపక్షాలు ఏకముఖంగా పోరాడవు. 15 ఏండ్లకు అధికారంలోకి వచ్చేందుకు ఆ పార్టీలకు సాధ్యపడవచ్చు. కమ్యూనిస్టుపార్టీలో చీలికలురావడం మాకు సంతోషంగావుంది.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణపు పనిని ప్రారంభించేందుకుగాను ఈ ఏడాది రు 3 కోట్లు కేటాయించాము. వచ్చే ఏడాది రు 5 కోట్లు కేటాయించదలచాము.

గుంటూరు జిల్లాలో ఎక్కువ ఫ్యాక్టరీస్థాపనకు యింతవరకు ఎవ్వరూ ముందుకు రాకపోవడం నివారకరము. పరిశ్రమలపై ధనికులు తమదృష్టిని కేంద్రీకరించడంలేదు. వివిధ రకాల పరిశ్రమల వెలకొల్పటాన్ని చేపట్టనలసిందిగా ధనికులకు విజ్ఞప్తిచేస్తున్నాను.

వచ్చేఏడాదిముండి సాగకుంటం సాగును పరిమితంచేయవలసిందిగా గుంటూరు జిల్లాలోని పొగాకు ఉత్పత్తిదారులకు సలహా యివ్వవలసిందిగా వ్యవసాయశాఖమంత్రిని కోరాను. పొగాకు పరిశ్రమను, ఉత్పత్తిదారులను మంచి స్థితిలో వుంచేందుకు మార్గాలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అన్వేషిస్తున్నవి."

సమితి అధ్యక్షుడు శ్రీ దండు రామక్రిష్ణారెడ్డి ముఖ్యమంత్రి ప్రభృతులకు స్వాగతపత్రాలు సమర్పించారు.

రు 6500 ల ఖర్చుతో కట్టించిన 'సబ్బాది వసతిగృహాల' (స్టాఫ్ క్వార్టర్స్)కు మున్సిపల్ పరిపాలనశాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరము రైతులజీవన పరిస్థితులు చాలా మెరుగయ్యాయని మంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య అన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ భవనానికి శంకుస్థాపన చేశారు. రు 28 వేల ఖర్చుతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని విస్తరించదలచారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కాసు వెంగళరెడ్డి సమితి చర్మకారక ప్రదర్శనా శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాండా నారపరెడ్డి మంచినీటి బావికి ప్రారంభోత్సవం జరిపారు.

పంచాయతీ కార్యాలయ భవన ప్రారంభోత్సవం

నరసరావుపేటకు 15 మైళ్లలోని వెల్లాల చెరువు గ్రామంలో పంచాయతీ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ, విద్యుదుత్పత్తికిగాను రాష్ట్ర ప్రభుత్వము ఈ ఏడాదికి రు 23 కోట్లు కేటాయించిందని విద్యుత్ సరఫరాను మెరుగు పరచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. వెంగళరెడ్డి మాట్లాడుతూ, వెల్లాల చెరువు గ్రామంలో వచ్చే ఏడాదిమాధ్యమిక పాఠశాల ప్రారంభించబడుతుందనిహామీయిచ్చారు. ఈసందర్భంగా జరిగినసభకు శ్రీ జి. బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. అంతకుముందు సమితి అధ్యక్షుడు శ్రీ సి హెచ్. వీరయ్య ముఖ్యమంత్రి ప్రభృతులకు స్వాగతపత్రాలను సమర్పించారు.

ఈ పర్యటనలో దారిపొడవునా —అర్జంకి, ఏటుకూరు, వాయిదల తదితర గ్రామాలలో స్థానికనాయకులు ముఖ్యమంత్రికి పూలమాలలు వేశారు.

సైప్రస్ రిపబ్లిక్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్ (మధ్యలోనివారు). సైప్రస్‌లోని సమితి శాంతి సేనాధిపతి జనరల్ ప్రేంసింగ్ గ్యాని తరపు ప్రతినిధి జనరల్ కారోస్ ఫ్లోరెస్ పైవా-చాపీస్ (బ్రజిల్). సైప్రస్‌లో సమితి ఉన్నతకార్యదర్శి అంతరంగిక ప్రతినిధి శ్రీ పియర్ స్పినెల్లి (కుడివైపున ఉన్నవారు) శాంతిసేననుగూర్చి చర్చిస్తున్న దృశ్యం.

బ్రిటన్ కునూలువస్త్రాల ఎగుమతి కైలైసెన్సులు

అమెరికానుంచి రు 22 కోట్ల విలువకు ప్రత్తి సప్లయి

బొంబాయి, ఏప్రిల్ 17: బ్రిటన్‌కు నూలువస్త్రాల ఎగుమతికి లైసెన్సులిచ్చేవద్దని ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఎగుమతుల జాయింటు చీఫ్ కంట్రోలరు కోటాలను దిగువవిధంగా వంపిణీ చేస్తామని తెలిపారు.

స్థిరపడిన ఎగుమతిదారులు 1962 డిసెంబరు 1 నుంచి 1963 నవంబరు 30 వరకు చేసిన ఎగుమతులలో సగం వరకు మించకుండా ఇప్పుడు ఎగుమతి చేసుకోవచ్చు. లైసెన్సులున్న వారికి అధర్డిబేషన్ సర్టిఫికెట్లను ఎగుమతుల వృద్ధి మండలివారు ఇస్తారు. ఇవి మే 31 వరకు చెల్లుతాయి. రెడీమేడ్ దుస్తుల ఎగుమతిదారులు 1962 డిసెంబరు–1963 నవంబరు మధ్యకాలంలో ఎగుమతి చేసిన దానిపై రెట్టింపు ఇప్పుడు ఎగుమతి చేయవచ్చు. ఇది వరలో ఎగుమతి చేయని ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులు కంట్రాక్టులు చేసుకునివుంటే వాటిని అమలు జరుపుకోవచ్చు. అయితే 20 వేల చ. గ. లకు మించరాదు.

అమెరికానుంచి రు 22 కోట్ల విలువకు 367 వేల బేళ్ల అప్‌లాండ్ ప్రత్తిని దిగుమతి చేసుకోవడానికి పి. ఎల్. 480 క్రింద నేడు న్యూఢిల్లీలో సంతకాలు జరిగాయి. జూన్‌లో ఇది సప్లయి అవుతుంది. దీనివల్ల నూలువస్త్రాల ఉత్పత్తి పెరుగుతుంది. వాటిధర స్థిరంగా వుండడానికి వీలుకలుగుతుంది. భారత ప్రభుత్వం ఈ ప్రత్తికి డబ్బును రూపాయిలలో చెల్లిస్తుంది. అమ్మకాలలో వచ్చిన డబ్బులో సుమారు 80శాతం తిరిగి భారత్‌కు ఋణాలు, గ్రాంట్లుక్రింద అమెరికా ఇచ్చివేస్తుంది.

ఫెస్టర్ బౌల్స్ అమెరికా ప్రభుత్వం తరపున, శ్రీ గోవిందన్ నాయరు భారత ప్రభుత్వం తరపున సంతకాలు చేశారు.

'కళాప్రపంచ' కి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 18: 'కళాప్రపంచ' అనే సాంస్కృతిక సంస్థకు స్థానిక పరిపాలనాశాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య ఏప్రిల్ 19 సాయంత్రం 5–30 లకు బర్కత్‌పురా ఆంధ్ర యువకమండలిలో ప్రారంభోత్సవంచేస్తారు. అడ్వకేట్ జనరలు శ్రీ బి. ఆర్. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహిస్తారు.

పాఠశాలలో ప్రేలుడు ఒకరి మృతి

బాంబుల స్వాధీనం: 48 మంది అరెస్టు

సాహిబ్‌గంజ్ (బీహారు), ఏప్రిల్ 19: స్థానిక మసీదుకు సంబంధించిన ఒకపాఠశాలలో ఈ నెల 16 వ తేదీన ప్రేలుడు సంభవించిన ఫలితంగా ఒకరు మరణించారు; మరో ఇద్దరు గాయపడ్డారు.

పాఠశాలలో వెంకే కొన్నిబాంబులు, ప్రేలుడు పదార్థాలు, యాసిడ్ స్వాధీనము చేసుకున్నామని పోలీసులు చెప్పారు.

ఈ సందర్భంగా, నిన్నటివరకు 48 మందిని అరెస్టు చేయడమైనది. అరెస్టయిన వారిలో పురపాలకసంఘసభ్యుడు, ఒకయూనానీ వైద్యుడు (హకీమ్) వున్నారు.

సాహిబ్‌గంజ్ పట్టణములో క్రి. ప్రా. కో. 144 వ సెక్షన్ క్రింద ఉత్తరువు మొన్న పకటించబడినది. పరిస్థితి ప్రశాంతంగా వున్నది. ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. సంతాల్ పరగణాల డిప్యూటీ కమిషనర్, భగల్‌పూర్ పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ ఇక్కడికి వచ్చారు.

పూర్వ విద్యార్థి మహాసభ

బ్రాహ్మణ కోడూరు ఏప్రిల్ 18: స్థానిక పాఠశాల పూర్వవిద్యార్థి మహాసభను ఈ నెల 26 వ తేదీన జరుపుతున్నారు. మహాసభను జయప్రదమొనర్చవలసిందిగా పూర్వవిద్యార్థులకు ఆహ్వాన సంఘం వారు విజ్ఞప్తి చేయడమైనది.

జంతుప్రదర్శనశాలలో బాలల విభాగం

హైదరాబాద్, ఏప్రిల్ 18: వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. జలరామరెడ్డి నేడు 300 యకరాల స్థలంలో కొత్తగా ఏర్పాటుచేసిన జంతుప్రదర్శనశాలలో బాలల విభాగమునకు ప్రారంభోత్సవము జరిపారు.

ఈ సందర్భమున ఆకాశవాణికి ఇచ్చిన ఒక సందేశములో "రాష్ట్ర ప్రభుత్వము ఈ పార్కును దేశంలో నల్లా ఉత్కృష్టమైన వినోదకేంద్రముగా అభివృద్ధి చేయదలచినటు సాలీనా దీనిక్రింద రు 10 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు" వ్యవసాయమంత్రి చెప్పారు.

పార్కును అభివృద్ధిచేస్తున్న తీరునువట్ల మంత్రి సంతృప్తిని వెల్లడించారు.

నీగ్రోల ఇంటిలో బాంబు పెట్టినవానికి శిక్ష

జాక్సన్‌విల్ (ఫ్లారిడా) ఏప్రిల్ 18: నీగ్రోలు నివసిస్తున్న ఇంటిలో బాంబు పెట్టినందుకుగాను విలియమ్ రోస్‌క్రాన్స్ అనే ఒక మెకానిక్‌కు ఇప్పటి ఫెడరల్ న్యాయస్థానం 7 సంవత్సరాలు జైలుశిక్ష విధించింది.

అల్పసంఖ్యాకులపట్ల పాకిస్తాన్ అమానుషవైఖరి

మారేటట్లు ప్రభుత్వం పత్తిడిచేయాలని ఢిల్లీసభలో పలువురి ప్రసంగాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులను బయటకు గెంటివేయటం ఒక 'పద్ధతి ప్రకారం' జరుగుతున్నదనీ, పాకిస్తాన్ తన విధానాన్ని మార్చుకునేటట్లు భారతప్రభుత్వం గట్టి ఒత్తిడి తేవాలని నేడిక్కడ జరిగిన ఒక సభలో పలువురు ప్రసంగించారు.

తూర్పు పాకిస్తాన్లో అల్పసంఖ్యాకుల క్షేమభద్రతలు కాపాడేందుకూ, భారతదేశం పడ్డవేసిన వారికి సత్వర పునరావాస సౌకర్యాలు కలిగించేందుకూ ఒక 'సమగ్ర పథకాన్ని' సూచించేందుకు ఒక సభ ఏర్పాటు చేయబడింది. రెండురోజులు జరిగే ఈ సభకు దాదాపు అన్ని రాష్ట్రాలనుండి సుమారు 250 మంది ప్రతినిధులు వస్తారు.

సభకు శ్రీ సిహెచ్. వి. రామన్ అధ్యక్షత వహించారు. ప్రభుత్వం ఈ సమస్య తీవ్రతను గ్రహించి, దీనిని ఎదుర్కొనేందుకు అవరణ సమర్థమైన వాస్తవిక దృక్పథంతోకూడిన విధానాన్ని అవలంబించాలని ఆయన అన్నారు. భారతదేశం అత్యంత ప్రియంగా ఎంచుకొన్న జాతీయ ఏలువలనూ, లౌకిక జీవన విధానాన్ని భగ్నం చేయడానికే భారతలోనే పాకిస్తాన్ అక్కడి హింసాయుత, బలప్రయోగాలు, క్రయిస్తవులపై ఒక పద్ధతి ప్రకారం అత్యాచారాలు జరిపిస్తున్నది. భారత ప్రభుత్వం తన కర్తవ్యాలద్వారా నూ, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని కూడగట్టటం ద్వారా నూ అల్పసంఖ్యాకులకు మానవ హక్కులు లభించేటట్లు చేయాలి, పాకిస్తాన్ తన విధానాన్ని మార్చుకొనేటట్లు ఒత్తిడి తేవాలి. ఈ ప్రయత్నాలు ఫలించకపోతే, రుణదేశం రాదలచి పారిపోయినవారిని ఇక్కడికి సురక్షితంగా చేర్చే ఏర్పాటు చేయాలి' అని శ్రీ రామన్ అన్నారు. ఈ దేశంలో అల్పసంఖ్యాకులను ఎవరూ ఎట్టి ఇబ్బందులూ పెట్టరాదనీ, దొంగతనంగా ఈ దేశం చేరిన పాకిస్తానీలను వెళ్లగొట్టటంలో ప్రభుత్వం ప్రాలుమాలుతనం చూపరాదనీ కూడా ఆయన అన్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వం అల్పసంఖ్యాకట్లు అనుసరిస్తున్న అమానుష వైఖరిని విశదం చేయటానికి ముస్లిం, క్రయిస్తవబౌద్ధ దేశాలకు వెళ్లేవారుగా ప్రజాహిత జీవితంలో ప్రసిద్ధి పొందినవారితో కూడిన ప్రతినిధివర్గాలను పంపాలనికూడా శ్రీ రామన్ సూచించారు.

శ్రీయుతులు ఎస్. సి. ఛటర్జీ, డి. పి. ఘోష్, సర్దార్ కపూర్‌సింగ్, వి. జి. దేశపాండే, బారిస్టర్ జమ్షెడ్ ప్రభృతులు పాకిస్తాన్ అమానుష వైఖరిని విమర్శిస్తూనూ కాందిశీకులకు సకల సదుపాయాలు చేయాలంటూనూ ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వేసవి శలవులు

హైదరాబాద్, ఏప్రిల్ 18: ఆంధ్రప్రదేశ్ హైకోర్టును వేసవి శలవులకు ఏప్రిల్ 20 వ తేదీ సోమవారంనుండి 1964 జూన్ 5 వరకు మూసివేస్తారు.

న్యా. నరసింహం, న్యా. మహమ్మద్ మీర్జా, శలవుల్లో ప్రతి మంగళవారము (శలవులో చివరి మంగళవారము మినహా) లలో విడివిడిగా కూర్చొని ఉదయం 10–45 లకు అర్జంటు దరఖాస్తులను పరిష్కరిస్తారు. ఏ మంగళవారం నాడు శలవు దినమైతే ఆ తరువాత వచ్చేసోమవారం కోర్టును నిర్వహిస్తారు. అవసరమైతే వెంచిగా కూడా నిర్వహిస్తారు.

డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ వి. కృష్ణస్వామి, అసిస్టెంటు రిజిస్ట్రారు శ్రీ జి. వెంకట కృష్ణయ్య శలవుల్లో ఉద్యోగులుగా వుంటారు.

కొవ్వూరు మునిసిపాలిటీ

హైదరాబాద్, ఏప్రిల్ 18: తణుకు గోదావరిజిల్లా కొవ్వూరును మునిసిపాలిటీగా మారుస్తున్నారు. ఈ కొత్త మునిసిపాలిటీ క్రింద కొవ్వూరు, నందమూరు చేములూరు పంచాయతీ ప్రాంతాలు వుంటాయి.

సర్వమానవప్రేమ: రెడ్‌క్రాసుమనస్తత్వం

అలవర్చుకోవాలని రాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: కులం, మతం, జాతివంటి అడ్డుగోడలు లేని, మానవులు పరస్పరం ఒకరికొకరు సాయపడటం, ప్రేమించుకోవటం సేవ్‌లెటులువంటి రెడ్‌క్రాస్ మనస్తత్వాన్ని అలవరచుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి భవనంలో భారత రెడ్‌క్రాసు సంఘం, సెంట్‌జాన్ అంబులెన్స్ సంఘం తాలూకు వార్షిక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

విజ్ఞానం, సాంకేతిక నైపుణ్యం ద్వారా మానవాళికానికి ముప్ప రాదని, మానవ స్వభావం నిజంగా పరివర్తన చెందినప్పుడే మానవాళికానికి ముప్ప అని రాష్ట్రపతి అన్నారు.

మానవ హృదయం సృజనాత్మక, వినాశకరమైన ప్రవృత్తుల సమరరంగం. దేశాలు, మానవులు సజీవంగా నిలబడి ఉండాలంటే మనిషిలోని దుష్టప్రవృత్తులు అణచివేయబడాలని రాష్ట్రపతి సూచించారు.

ప్రతిభావంతములైన సేవలు చేసిన తొమ్మిది మంది రెడ్‌క్రాసు కార్యకర్తలకు రాష్ట్రపతి బహుమతులను వంచిపెట్టారు.

ప్రస్తుతం భారత రెడ్‌క్రాసు హెడ్ క్వార్టర్స్‌లో స్టాఫ్ ఆఫీసరుగా పనిచేస్తున్న మిస్ ఎడిత్‌పాల్‌కు 'స్కారెస్సు నైటింగేల్ పతకం' బహూకరించబడింది. 1962—63లో 22 దేశాలలో వృత్తి నర్సులు స్వచ్ఛంద ఆయాలు మున్నగువారు మొత్తం 36 మంది బహుమతులనందుకున్నారు. వారిలో ఈమె ఒకరు. ఈ పతకాన్ని రెడ్‌క్రాసు అంతర్జాతీయ సంఘం బహూకరించింది.

రెడ్‌క్రాసు పశ్చిమ బెంగాల్‌రాష్ట్రం విభాగం ఉపాధ్యక్షురాలు శ్రీమతి గీతాముఖర్జీ, నాసిక్‌జిల్లా విభాగం గౌరవకార్యదర్శి శ్రీ ఆనంద్ గుండోగోఖలేలకు భారత రెడ్‌క్రాసు పతకాలు లభించాయి.

యోగ్యతా పత్రాలను అందుకున్న ఆరుగురు:— శ్రీమతి చెన్న సరస్వతిరావు, మిస్ నీలకమల్‌కన్నార్, శ్రీతంజావూరు పురుషోత్తం సంతానకృష్ణ నాయుడు, శ్రీ కేదార్‌నాథ్, డాక్టర్ సాధుచంద్‌వినాయక్, మేజర్ సుధాంశు మోహన్‌గుప్తా.

పోస్టుఫారం మన దగ్గరకు వస్తుందా?
దాని
శ్రీ గిరిజా గైడ్
చదివితే
మనం పోస్టుఫారంలో చేరుతాంగా!

కొంచంసేపు పని చేస్తేనే అలసిపోతున్నావా?
బోర్న్-విటా త్రాగండి
బలము మరియు శక్తికోసం క్యాడ్‌బరీస్ బోర్న్-విటా
తయారు చేయువారు: Cadbury's
Cadbury's BOURN-VITA THE IDEAL FOOD DRINK MADE BY CADBURY'S SPECIALISTS IN FOOD DRINKS FOR 100 YEARS

కృష్ణా
మిఠాయిలు ఇచ్చి పిల్లలను సంతోషపెట్టండి
పరిశుభ్రమైన చెరుకు గానుగ ఆడిన చక్కెరతో పరిపూర్ణమైన ఆరోగ్యనూత్రాల ననుసరించి తయారుచేయబడిన కృష్ణా మిఠాయిలు.
పిల్లలు గంతేస్తారు!
పెద్దలు ఆదరిస్తారు!!
KCP
ఉత్పత్తిదారులు:
ది కె. సి. పి. లిమిటెడ్
ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్
23SA

తక్కువ వెలతో హెచ్చు నిచ్చునది యీ సిగరెట్టే
NUMBER TEN VIRGINIA CIGARETTES MADE IN INDIA
25 న.పై. 10 కు
50 న.పై. 20 కు
విప్పుము చూడుము రుచిచూడుము నిశ్చయించుము
కార్ఖానా తాజా నిచ్చు యీ సిగరెట్ల పేకెట్టును.
ఈ శ్రేష్ఠ మిశ్రమ మను సువర్ణ వర్జీనియా పొగాకు నొకసారి.
మేలైన దీని పొగను.
హెచ్చు ఖరీదుగల సిగరెట్లతో వీటిని పోల్చి వీటి విలువను.
ACI-NTN-56-Tp

మూడుజిల్లాల్లో గృహ నిర్మాణ పథకం అమలు

—మంత్రి శ్రీ ఆలపాటి వివరణ

(ఆంధ్రపత్రిక విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 19: ఈ ఏడాది గుంటూరు, ఖమ్మం, చిత్తూరుజిల్లాలలో ప్రయోగాత్మకంగా గృహనిర్మాణపథకం అమలుపరచి రాష్ట్రప్రభుత్వంచేబట్టిన పదిమున్సిపల్ పరిపాలన, గృహవసతిశాఖలమంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య చెప్పారు.

నిన్న 'ఆంధ్రపత్రిక' పత్రిక ప్రతినిధి పత్రి ఇంటర్వ్యూలో మంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య ఇంకా యిలా చెప్పారు:

"వచ్చే ఏడాదినుండి ఈ పథకం ఇతరజిల్లాలకుకూడా విస్తరించబడుతుంది. ఈ పథకం ప్రకారం యీ సంవత్సరం పైమూడుజిల్లాలలో గృహనిర్మాణాలకుగాను మొత్తం రు 6 లక్షలు ఖర్చుచేయడమే జరుగుతుంది. ఇందుకుగాను ఒక్కొక్కజిల్లాలో ఒకటిరెండు గ్రామాలను ప్రభుత్వం ఎంపికచేసి 100 ఇళ్లు కట్టిస్తుంది. మున్ముందు విస్తరణకు అనుగుణంగా ఈ ఇళ్లు 'ప్లాను' రూపొందించబడతాయి. అర్హులకుగా పనుకబడిన తరగతివారికి ఈ పథకం అందరికీ వర్తిస్తుంది.

రాజధానిలో చౌకదుకాణాల హెచ్చింపు

ప్రభుత్వం సంసిద్ధత

హైదరాబాద్, ఏప్రిల్ 19: ఇప్పుడున్నవి చాలవనిపించే జంటనగరాలలో మరికొన్ని చౌకధర దుకాణాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము సిద్ధమైనదని పౌరసరాల మంత్రి శ్రీ ఎ. జలరామరెడ్డి నిన్న శాసనసభలో చెప్పారు.

నిన్న సాయంత్రము నగరకాంగ్రెసు కార్యాలయంలో నగర యువ. యల్. ఏలు, యువ. యెల్. ఏలు, కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో మాట్లాడుతూ మునక బియ్యాన్ని లోని గిడ్డంగులలో నిల్వచేసి నిమిత్తము కోటి రూపాయలు మంజూరుచేసి వున్నట్లు వ్యవసాయమంత్రి తెలియజేశారు.

నగరములోని చౌకధర దుకాణాల సరఫరా, బిడ్డంగి సరఫరాలలో జాయింటు కలెక్టరుకు సహకరించే నిమిత్తము ఒక డిప్యూటీ కలెక్టరును నియమించ నున్నట్లుమంత్రిచెప్పారు.

అంధ్రప్రదేశ్ హైకోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 18: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ నరసింహం, శ్రీ మహమ్మద్ మీర్జా, ఈ నెల 20 వ తేదీ సోమవారం నుండి 1964 జూన్ 5 వరకు మూసివేస్తారు.

న్యా. నరసింహం, న్యా. మహమ్మద్ మీర్జా, శలవుల్లో ప్రతి మంగళవారము (శలవులో చివరి మంగళవారము మినహా) లలో విడివిడిగా కూర్చొని ఉదయం 10–45 లకు అర్జంటు దరఖాస్తులను పరిష్కరిస్తారు. ఏ మంగళవారం నాడు శలవు దినమైతే ఆ తరువాత వచ్చేసోమవారం కోర్టును నిర్వహిస్తారు. అవసరమైతే వెంచిగా కూడా నిర్వహిస్తారు.

డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ వి. కృష్ణస్వామి, అసిస్టెంటు రిజిస్ట్రారు శ్రీ జి. వెంకట కృష్ణయ్య శలవుల్లో ఉద్యోగులుగా వుంటారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.